# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శనివారం, 27 - జనవరి - 2024 |సంపుటి : 16 |సంచిక : 202 |పేజీలు 10 | వెల : 6/-


## రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

**సిఎం రేవంత్ తదితరుల హాజరు**

**ఎప్పటిలాగే బిఆర్ఎస్ నేతల గైర్హాజరు**



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై ఆతిథ్యం ఇవ్వగా.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రంలోని ప్రముఖులను గవర్నర్ రాజ్‌భవన్‌కు ఆహ్వానించి తేనీటి విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్న విషయం తెలిసిందే. అయితే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గానీ.. ఆ పార్టీ తరఫున ముఖ్య నేతలెవ్వరూ హాజరుకాలేదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా కెసిఆర్ హాజరు కాలేదు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, గోరటి వెంకన్నలు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా గైర్హాజరు మాత్రం పరిపాటిగా వస్తోందనే విమర్శలు బీఆర్ఎస్‌పై గట్టిగానే

మిగతా 10లో..

## ఇండియా బ్లాక్‌తోనే ఉన్నాం..

**అయితే కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలన్న జేడీ(యూ)**



పాట్నా : ఇండియా బ్లాక్‌తో ధృడంగా ఉన్నామని, అయితే భాగస్వామి పార్టీలు, సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్ 'ఆత్మపరిశీలన' చేసుకోవాలని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు చెందిన జేడీ(యూ) శుక్రవారం స్పష్టం చేసింది. ఈ విషయాన్ని జేడీ(యూ) రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ సింగ్ కుస్వాహా ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలోకి జేడీ(యూ) తిరిగి వెళుతుందని పుకార్లు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఉమేష్ సింగ్ కుస్వాహా ఈ ప్రకటన విడుదల చేశారు. 'బీహార్‌లో అధికారంలో ఉన్న మహా కూటమిలో అంతా బాగానే ఉంది. అయితే ఒక ఎజెండాలో భాగంగా మీడియాలో ఊహాగానాలు నడుస్తు న్నాయి' అని మీడియా ప్రతినిధులతో కుస్వాహా అన్నారు. 'నిన్నటి మాదిరిగానే ఈ రోజు కూడా ముఖ్యమంత్రిని కలిసాను. అలాగే చక్కర్లు కొడుతున్న పుకారుల్లో ఎలాంటి నిజం లేదు. అలాగే పార్టీ ఎమ్మెల్యేలను పాట్నాకు రమ్మని కోరినట్లుగా వచ్చిన పుకార్లను కూడా మేం తిరస్కరిస్తున్నాం' అని కుస్వాహా తెలిపారు.



## త్వరలో ప్రజల్లోకి వస్తా..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

త్వరలోనే ప్రజల్లోకి కేసీఆర్ వస్తానని ప్రకటించారు. కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి ఒకటిన కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. భేటీకి రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉందన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ప్రశ్నించాలన్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. ఆపరేషన్ మ్యానువల్, ప్రోటోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసుకుంటారన్నారు. బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, ఎవరితోనూ సంబంధం లేకుండా గట్టిగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. త్వరలోనే తాను సైతం ప్రజల్లోకి వస్తానని చెప్పారు. సమావేశం అనంతరం రాజ్యసభలో బీఆర్ఎస్ నేత కే కేశవరావు మాట్లాడుతూ.. విభజనచట్టంలోని హామీలపై పార్లమెంట్‌లో మాట్లాడుతామన్నారు. కృష్ణాబోర్డు ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. తెలంగాణ గళం, బలం, దళం బీఆర్ఎస్సేనని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం కోసం ఏం చేయాలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు.

# రాజ్యాంగబద్ధ పాలనలోనే

# పేదలకు ప్రగతి ఫలాలు

**100 రోజుల్లో హామీలు అమలు చేసి ప్రజల ముఖాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం**

**గత పదేళ్లలో విధ్వంసమైన రాజ్యాంగ విలువలు, వ్యవస్థలను పునర్నిర్మించుకుంటున్నాం**

**గణతంత్ర దిన ప్రసంగంలో గవర్నర్ తమిళిసై**

**హాజరైన సీఎం రేవంత్, మండలి చైర్మన్ గుత్తా, మంత్రులు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొలువుదీరిన క్షణం నుంచీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైందని.. ఆరు గ్యారంటీల్లో రెండు ఇప్పటికే అమల్లోకి వచ్చాయని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. మిగతా గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేసి ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత పాలకుల నిర్వాకంతో చిన్నాభిన్నమైన ఆర్థిక పరిస్థితి, వ్యవస్థలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నామని వ్యాఖ్యానించారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 'పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించినప్పుడు.. పోరాటాలు, తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తిని ప్రజలకు రాజ్యాంగం ఇచ్చింది. ఆ రాజ్యాంగ స్ఫూర్తి, హక్కులతోనే తెలంగాణ సాధించుకున్నాం. తెలంగాణలో పాలన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా సాగినప్పుడు, దీనికి చరమగీతం పాడే అవకాశాన్ని కూడా రాజ్యాంగం ఇచ్చింది. గత 10 ఏళ్లలో పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, నియంతృత్వ ధోరణితో వ్యవహరించడాన్ని సహించని తెలంగాణ సమాజం.. ఇటీవలి ఎన్నికల్లో తమ తీర్పు ద్వారా ఆ ధోరణికి చరమగీతం పాడింది.

మిగతా 10లో..

## తమ్మినేనికి సీఎం రేవంత్ పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి సీఎం తెలుసుకున్నారు. ఏఐజీ ఆస్పత్రి చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి, ఇతర వైద్యులని అడిగి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. వాటి పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. తమ్మినేని త్వరగా కోలుకోవాలనీ, ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సమయంలో పలు రాజకీయ, ఇతర అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసినప్పుడు ఇచ్చిన విజ్ఞాపన పత్రంలోని సమస్యల పరిష్కారం ఎంత వరకు వచ్చిందని తమ్మినేని ప్రస్తావించారు. వాటిని పరిష్కరిస్తామంటూ సీఎం హామీ ఇచ్చారు. అయితే రాష్ట్రంలో తమ్మినేని చేపట్టిన మహాజన పాదయాత్రలో పాల్గొన్నట్టు గత స్మృతులను రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు.

## సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డిజిపి

**బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డి**



హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సెక్రెటరీ అనితారామచంద్రన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులు గా పాల్వా యి రజనీకుమారి, అనితారాజేంద్రతో మహేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. రెండురోజుల కిందట టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కొత్తగా చైర్మన్ నియమితులైన మహేందర్‌రెడ్డి ఆ పదవిలో 11 నెలల పాటు కొనసాగనున్నారు. టీఎస్‌పీఎస్‌పీ నిబంధనల ప్రకారం చైర్మన్‌గా.. కమిషన్ సభ్యులుగా నియమి తులైన వారు 62 ఏండ్లు వచ్చేవరకు మాత్రమే పదవిలో కొనసాగేందుకు అవకాశం ఉంది. అలాగే ఆరేళ్ల పాటు మాత్రమే ఆ పదవిలో కొనసాగాల్సి ఉంటుంది. 1962లో డిసెంబర్3న జన్మించిన మహేందర్‌రెడ్డికి ప్రస్తుతం ఆయనకు 61 సంవత్సరాలు. ఇంకో 11 నెలలు ఆయనకు 62 సంవత్సరాలకు చేరుతుంది. ఈ నేపథ్యంలోనే ఆయన 11 నెలల పాటు పదవిలో కొనసాగనున్నారు.

## నారీశక్తి, సైనిక పాటవానికి సలామ్..

**ఢిల్లీ కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం**

**అందరినీ ఆకట్టుకున్న కవాతు**

**ఊపిరి బిగపట్టేలా చేసిన మహిళల వీర విన్యాసాలు**

**తొలిసారి మోగిన బిఎస్ఎఫ్ మహిళా బ్యాండ్**

**అయ్యారే అనిపించిన యుద్ధ విమానాల విన్యాసాలు**

**వీర తెలంగాణ త్యాగాల ప్రతీకగా రాష్ట్ర శకటం**

**సైనిక వందనం స్వీకరించిన రాష్ట్రపతి ముర్ము**

**ముఖ్యఅతిథిగాఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్**

**ప్రత్యేక ఆకర్షణగా మోడీ**






న్యూఢిల్లీ : భారతదేశ సర్వసత్తాక, ప్రజాస్వామిక, గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవం 75వ వేడుకలు దేశ రాజధానిలో సగర్వ రీతిలో జరిగాయి. శుక్రవారం ఓ వైపు ఆసేతుహిమాచలం త్రివర్ణ పతాకం రెపరెపల దశలోనే స్థానిక కర్తవ్యపథ్‌లో రిపబ్లిక్ డే వేడుకలు పలు ప్రతీకాత్మక కీర్తి దాయక సంకేతాల నడుమ సాగాయి. జాతీయతా భావోద్వేగం అణువణువునా రంగరించుకుని దేశం గుండెస్పందనను ప్రతిఫలించాయి. ప్రత్యేకించి మహిళా సాధికారికత, మహిళా శక్తి, సుసంపన్న సాంస్కృతిక వారసత్వం అడుగడుక్కి ఉట్టిపడింది. మరో వైపు శత్రువును దడదడలాడించే రీతిలో దేశ రక్షణ వ్యవస్థ, సైనిక పాటవాల ప్రదర్శన, ఈ నేపథ్యంలో ఆద్యంతం ఆకట్టుకునే రీతిలో సాగిన కవాతులు, పలు రకాల సాహసవిన్యాసాలు ఆహుతులను కట్టిపడేశాయి. క్షిపణులు, యుద్ధ విమానాలు, పర్యవేక్షక, నిఘా ఆయుధాలు, పరికరాలు, మారణాయుధాల వ్యవస్థలు వంటివి ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. దేశ బలీయ ఆత్మరక్షణ శక్తి జాతికి మరోసారి పరిచయం చేయడం ద్వారా త్రివిధ బలగాలు తమ వంతుగా దేశ ప్రజలకు భరోసా కల్పించాయి. ఈసారి రిపబ్లిక్ డే ఉత్సవాలకు ఫ్రాన్స్ అధ్యక్షులు ఎమ్మాన్యుయెల్ మెక్రాన్ హాజరయ్యారు. దేశ రాజధాని నడిబొడ్డున ఉండే కర్తవ్యపథ్ పరేడ్‌కు కేంద్రం అయింది. ముందుగా దేశ త్రివిధ బలగాల సర్వసేనాని, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ సైనిక వందనం పొందిన తరువాత పరేడ్ సందడి ఆరంభం అయింది. ప్రధాన అతిథి మెక్రాన్ తోడురాగా రాష్ట్రపతి ముర్మూ ప్రెసిడెంట్ బాడీగార్డుల దళం నుంచి అభివాదాలు పొందుతూ సాంప్రదాయక గుర్రాల బగ్గీలో కవాతు సందర్శనకు బయలుదేరారు.

మిగతా 10లో..

TIMES OF VARTHA (27-01-24)ffFB_times of varha main (13-2).qxd 1/27/2024 6:06 AM Page 2



## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పోలీసు కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

75వ. భారత గణతంత్ర దినోత్సవం పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్,హెూంగార్డు,మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .మన ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేస్తూ....మన వంతు భాద్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి జిల్లా పోలీస్ వ్యవస్తకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ (పోలీస్ కమిషనర్ సతీ మణి) శ్రీమతి నిషిత శర్మ గారు జెండా ఆవిష్కరించారు. ఆనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. సిఏఆర్ హెడ్ క్వార్టర్స్, సిటిసీ సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్, పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, ఎ ఆర్ ఆడిషనల్ డీసీపీ కుమారస్వామి, ట్రైనీ ఐపిఎస్ పి. మౌనిక, టౌన్ ఏసీపీ హరికృష్ణ, సీసీఆర్బీ ఏసీపీ గణేష్, ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి, వైరా ఏసీపీ రహెమాన్, ఎ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్,సీటీసీ ఏసీపీ కృపాకర్, సీసీఎస్ ఏసీపీ రవి పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

### ఖమ్మం, కూసుమంచిలోని క్యాంపు ఆఫీసుల్లో జాతీయ జెండావిష్కరించిన తుంబూరు దయాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

దేశ సర్వసత్తాక ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం, కూసుమంచిలోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాల యాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు సుదినం అని అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో మంత్రి పొంగులేటి అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలవుతు న్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతాయని భరోసా ఇచ్చారు. ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, మౌలిక సదుపాయాల కల్పన దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు.ఆటో అడ్డాల వద్ద : ఐ ఎన్ టీ యూ సీ ఆధ్వర్యంలో ఐటీ హబ్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్, పాత బస్టాండ్, టీటీడీ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ల వద్ద, తారకరామ ఆటోనగర్ లో ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జలగంనగర్, మేకల నారాయణ నగర్ తో పాటు పలుచోట్ల నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో



ముఖ్య అతిథిగా పాల్గొని దయాకర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు.రక్తదానం శిబిరంలో.గణతంత్ర దినోత్సవం సందర్భ ంగా ఖమ్మంరూరల్ మండలం ఏదు లాపురం గ్రామ పంచా యతీ పరిధిలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకుల ను దయాకర్ రెడ్డి అభి నందించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయ కురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి,జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, చావా శివ రామకృష్ణ, కొంగర జ్యోతిర్మ యి, నేలకొండపల్లి, తిరుమ లాయపాలెం ఎంపీపీలు వజ్జా రమ్య,బోడ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ తిరుమ లాయపాలెం మండలా ధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు, కొప్పుల అశోక్, నాయకులు మద్ది మల్లారెడ్డి, జొన్నలగడ్డ రవి, మియా భాయ్, ముస్తఫా,షేక్ ఇమామ్, అజ్మీరా అశోక్ నాయక్, చంద్రూ నాయక్, కానుగుల రాధా కృష్ణ, మొక్కా శేఖర్ గౌడ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ రుడావత్ రమా దేవి,చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీ కళారెడ్డి, పెంద్ర అంజయ్య, ఐ ఎన్ టీ యూ సీ నాయకులు విప్లవ్, నాగరాజు, ప్రసాద్ వీరితో పాటు పలువురు సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు,ఇతర ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పతాకావిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పతాకావిష్కరణ చేశారు. అంతకుముందు కలెక్టర్ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీ గా సీతంపేట



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సీతంపేట గ్రామపంచాయతీకి ఉ త్తమ గ్రామపంచాయతీ గా ఎంపిక అయినందున కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న సర్పంచ్ నారపోగు కొండలరావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్.

## టియూడబ్ల్యూజె(ఐజెయు) ఆధ్వర్యంలో ఘనంగా ప్రెస్‌క్లబ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ, టియూడబ్ల్యూజె(ఐజెయు) నగర కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ పతాకాన్ని టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ ఆవిష్కరిం చారు.మహాత్మాగాంధీ,అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను,విలువల్ని కాపాడు కునేందుకు జర్నలిస్టుల తమ కలాలను కదిలించాలన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణు గోపాల్, సీనియర్ నాయకులు నర్వనేని వెంకట్రావ్, ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామా పురుషోత్తం, యూనియన్ సీనియర్ నాయకులు ఏగినాటి మాధవరావు, మోహిను ద్దీన్, ఏలూరి వేణు గోపాల్, తాళ్లూరి మురళీకృష్ణ, జిల్లా నాయకులు నంచర్ల జనార్దన్‌చారి మేడి రమేష్, కళ్యాణ్, పి.సత్యనారాయణ, రాజు, గార్ల సురేష్‌కుమార్, వెంకట్ రాజు, మధులత, జి. నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చౌక్‌లో..

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

75వ గణంత్ర దినోత్సవ కార్యక్రమానికి పురస్కరించుకొని గాంధీ చౌక్ సర్కిల్ నందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పతాక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిలక్ మాట్లాడుతూ దేశంలో సేవలు చేసిన నేతలను స్మరిస్తూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో వెండి బంగారు నగల శాఖ అధ్యక్షులు బందు సూర్యం,కార్యదర్శి నకిరేకంటి సతీష్ , రాయపూడి వెంకట రామరావు , బూర్లే లక్ష్మి నారాయణ , గూడెపు నాగరాజు ,తూములూరి లక్ష్మి నరసింహ రావు,మాడిషెట్టి మధన్,పెనుగొండ శ్రీనివాస్,కొమ్మోజు చారి,గడ్డం శ్రీనివాస్,మిట్టపల్లి వేణు,మేకల నాగేశ్వర రావు, రావూరి వెంకటేశ్వర రావు,గోపు రామ్ రెడ్డి,గంధం కోటి, మామిడాల మహేష్, చట్టు మురళి,కుమ్మరికుంట్ల వంశీ,గుండపునేని ఉదయ్, జి. మణి కంట, గరిడేపల్లి.రాజేష్,మహేష్ రెడ్డి,దనకొండ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం





భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రగతిపై ఆయన సందేశం ఇచ్చారు. పాఠశాలల విద్యార్థులచే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ శాఖలలో ఉ త్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, వనజీవి రామయ్యలను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖలచే శకటాల ప్రదర్శనను ఆహుతులు ఆసక్తిగా తిలకించారు. ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, విద్యా శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, అటవీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, నీటిపారుదల, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ గురుకులాలు, పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ లు తమ శాఖల కార్యకలాపాలను ప్రదర్శిస్తూ స్టాళ్లు ఏర్పాటుచేయగా, కలెక్టర్, అతిధులు సందర్శించారు. గణతంత్ర వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్. జగ్జీవన్ కుమార్, న్యాయమూర్తులు, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు విశ్వస్ఫూర్తి సత్సంగం - ఆసన ప్రాణాయామ ధ్యాన శిక్షణ



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ఆధ్యాత్మిక విశ్వగురువు, వైజ్ఞానిక ఋషి, పూర్ణగురువులు శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి "స్ఫూర్తి సత్సంగం", ఖమ్మం పట్టణం,యఫ్సీఐ గోడౌన్స్ దగ్గరలోని, తారకరామ ఆటోనగర్, నందు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తుంబూరు దయాకర్ రెడ్డి,డిప్యూటీ సర్జన్ డా. రామా రావులు,ముఖ్య అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసారు.ఈ హైటెక్ ప్రపంచంలో, శారీరక శ్రమ లేకపోవడం,అలాగే ఈ సెల్‌ఫోన్, కంప్యూటర్ల రాకతో మానసిక సమస్యలు మనిషి ఆరోగ్యాన్ని అన్ని రకాలుగా దెబ్బతీస్తున్నాయి.శారీరక రోగాలు,మానసిక అశాంతతో ఎందరో సతమత అవుతున్నారు.శరీరక ఆరోగ్యానికి యోగా,మానసిక పరివర్తనకు ధ్యానం,నేటి పరిస్థితులలో అత్యంత అవసరం అని,ఈ విషయంలో,గురు విశ్వస్ఫూర్తి వారు సూత్రీకరించిన ఈ ఆసన ప్రాణాయామ ధ్యాన సాధన ఎంతో ఉపయుక్తంగా ఉందని తుంబూరు దయాకర్ రెడ్డి నొక్కి చెప్పారు.మరొక అథిదిగా వచ్చేసిన డా.రామారావు ఉపన్యసిస్తూ,"మానవత్వం అడు గంటుతున్న నేటి సామాజిక పరిస్థితుల నుండి మానవ జాతిని సమూలంగా మార్చడానికి, ఆత్మీయ సమాజ స్థాపనే లక్ష్యంగా గురు విశ్వస్ఫూర్తి వారు వారి జీవితాన్ని త్యాగం చేసి, దశా బ్దాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఆధ్యాత్మికంగా ఒక అత్యున్నత స్థానానికి గురు విశ్వస్ఫూర్తి వారు చేరుకుని,ఆ స్థాయి నుండి వారు అందిస్తున్న జ్ఞాన సంపద ఒక రంగానికే పరిమితం కాకుండా, ఇటు భౌతికానికి,అటు ఆధ్యాత్మికానికి సంబంధించి,ఆత్మ పరమాత్మ స్థాయిలను కూడా స్పృశిస్తున్నారని తెలియజేసారు.రిటైర్డ్ టీచర్ శ్రీ గుంటి ప్రసాద్,గురు విశ్వస్ఫూర్తి వారు సూత్రీకరించిన ఆసన ప్రాణాయామ ధ్యాన సాధన యొక్క ప్రత్యేకతను తెలియజేస్తూ,అందరితో సాధన చేయించారు.ఈ కార్య క్రమంలో,ఎవ్వుల రవికుమార్,నువ్వుల సురేష్,కొంపెల్లి వెంకటేష్, కానుగుల రాధాకృష్ణ,జంగాల రవీంద్రబాబు,విష్ణుప్రియ,దీకుంట్ల అనంతారావు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు చిన్నమల్లారెడ్డి పాఠశాల ఉపాధ్యాయుడు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి




కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక, రసాయన శాస్త్రం ఉపాధ్యాయుడు పి. ప్రవీణ్ కుమార్ రూపొందిం చిన లర్న్ ఫిజికల్ సైన్స్ విత్ ఫన్ గేమ్స్ ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 28 నుండి ఫిబ్రవరి 2024 వరకు ఐదు రోజుల పాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరిగే జాతీయస్థాయి సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2024 లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా సైన్స్ అధికారి సిద్ధరామిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు అభినందనలు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
27-01-2024



# గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాక వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

75 వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత భారత దేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగిందన్నారు. కొత్తగా దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947 ఆగస్టు 28 న డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి అతి పెద్ద రాజ్యాంగాన్ని లిఖించుకున్నామన్నారు. 1930 లో పూర్ణ స్వరాజ్య కోసం ప్రకటన చేసి జనవరి 26 ను పూర్ణ స్వరాజ్య జయంతి దినోత్సవం జరుపుకోవాలని పిలుపునిచ్చి, ఆ తేదీ ప్రాముఖ్యత దృష్ట్యా బ్రిటిష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దు చేస్తూ జనవరి 26, 1950 నుండి నూతన రాజ్యాంగం అమలులోకి తెచ్చుకున్నామన్నారు. నాటినుండి భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను,సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో హక్కుగా పొందారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రామాల ప్రగతిని ప్రస్తావిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే తపనతో తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగా ఆరు గ్యారంటీల అమలుకు హామీ ఇచ్చి, రెండు గ్యారంటీలను ఇప్పటికే నెరవేర్చిందన్నారు. అందులో మహాలక్ష్మి పథకం క్రింద జిల్లాలో 27 లక్షల 75 వేల మంది మహిళలు ఆర్.టి.సి. బస్సులలో ఉచితంగా ప్రయాణించార న్నారు. అదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శమైన పాలన అందించుటకు గత జనవరి 28 నుండి ఫిబ్రవరి 6 వరకు ప్రతి ష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం క్రింద జిల్లాలోని 526 గ్రామ పంచాయతీలు,80 మునిసిపల్ వార్డులలో 6 గ్యారంటీల కోసం 2,94,799 ధరఖాస్తులతో పాటు ఇతర సమస్యల గురించి 13,367 దరఖాస్తులు స్వీకరించి కంప్యూట రీకరణ చేశామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు రైతన్నలకు వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు పంట పెట్టుబడి సాయం అందిస్తున్నదని అన్నారు. 2 లక్షల రూపాయల పంట రుణాల మాఫీకి ప్రభుత్వం బ్యాంకులతో సంప్రదింపులు జరుపుతున్నదని, పద్ధతి ప్రకారం ప్రక్రియ పూర్తి చేయుటకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని కలెక్టర్ పేర్కొన్నారు.అదే విధంగా యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజలు కూడా జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం శాసన సభ ఎన్నికలు సజావుగా నిర్వ హించుటలో చిత్తశుద్ధితో పనిచేసిన అధికారులకు, ఉత్తమ సేవలు అందించిన పలు వురు ఉద్యోగులకు కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ,పార్లమెంటు సభ్యులు బి బి పాటిల్, జిల్లా పరిషద్ చైర్ పర్సన్ దఫెదర్ శభ, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు మను చౌదరి, చంద్ర మోహన్, ట్రైనీ ఎస్పీ కాజల్ సింగ్, ఆర్డీవో లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలో 75 వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యక్రమంలో అనిల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలో వివిద పార్టీల అద్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో, ఎంపిడిఓ కార్యాలయంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో, సొసైటీ కార్యాలయంలో, రైతు వేదిక భవనంలో, గ్రామ పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) మరియు (బాలుర)లో, అంబెద్కర్ సంఘం, గంగ పుత్ర సంఘం, చాకలి సంఘం, ఆటో యూనియన్, వివిధ కుల సంఘాల నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట






మండల కేంద్రంలో శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండరినాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారుల నృత్యాలతో వీక్షకులను అలరించారు. చిన్నారులు వివిధ జాతీయ మహాత్ముల వేషధారణలతో కనుల విందు చేశారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ సౌమ్య నాగరాజు, వార్డు సభ్యులు నరేష్, రాజమని, షేఖ్ సలీమా, చిన్నారుల తల్లి తండ్రులు, వివిధ యువజన సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి కీలకోపన్యాసం చేశారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు డి. అరవింద్, అర్బన్ శాసన సభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ నీతూ కిరణ్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, ట్రైనీ ఐ.పీ. ఎస్ చైతన్య,డీ.ఎఫ్.ఓ వికాస్ మీనా,ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులు కలెక్టర్ ను కలిసి పరస్పరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు.ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్‌తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు,ప్రజలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, ఆఫీసర్స్ క్లబ్ లో జిల్లా పాలనాధికారి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

## ఉత్తమ ఎంపీడీఓగా ఎడపల్లి ఎంపీడీఓ గోపాలకృష్ణ ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓ గా ఎడపల్లి ఎంపీడీఓ గోపాల కృష్ణ ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం రిపబ్లిక్ డే పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన రిపబ్లిక్ డే సంబరాల్లో భాగంగా శుక్రవారం ఉత్తమ సేవలందించిన పలుశాఖల అధికారులను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించి అవార్డులను ప్రదానం చేశారు.ఈ క్రమంలో జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓ, డిస్ట్రిక్ట్ లెవెల్ బెస్ట్ మాస్టర్ ట్రైనర్ గా ఎడపల్లి ఎంపీడీఓ గోపాలకృష్ణ ను కలెక్టర్ సత్కరించి అవార్డులని ప్రదానం చేశారు.అలాగే ఉత్తమ ఎంపీఓగా ఎడపల్లి ఎంపీఓ సుభాష్ చంద్రబోస్ ఎంపికయ్యారు.

## బోధన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్




బోధన్ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని కోర్టు సముదాయ భవనంలో, ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కార్యా లయా లలో, పోలీస్ స్టేషన్ లలో ఆయా సంబంధిత అధి కారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో ఐదవ ఆదనపు జిల్లా న్యాయ మూర్తి రవి కుమార్,సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, ఆర్డీవో రాజా గౌడ్,ఏసీపీ కిరణ్ కుమార్, ఎమ్మార్వో గంగాధర్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి,పట్టణ సీఐ వీరయ్య,రూరల్ సీఐ శ్రీనివాస్ రాజ్, అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

### హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కుల చారి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



75వ గణతంత్ర దినోత్సవాన్ని పుర స్కరించుకుని మున్సిపల్ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బిజెపి జిల్లా పార్టీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ జాతీయ పథకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశా ప్రజ లందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ దేశ స్వరాజ్యం కోసం ఎంతో మంది ఆత్మ బలి దానాలు చేసుకుంటే వారి అఖంక్షాలకు అనుగుణంగా ప్రతి పౌరునికి స్వేచ్ఛ, సమానత్వం లాంటి హక్కులను కల్పిస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఆ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజునే జాతి ప్రజలందరం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని, భారత రాజ్యాంగం భారత ప్రజలమైన మనకు విశేషా హక్కులను కల్పించిందని, ఒకప్పుడు రాజులు రాణుల గర్భంలో నుంచి పుడితే బాబా సాహెబ్ అంబేద్కర్ కుల, మత, జాతి, లింగ బేధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన అందరికి ఓటు హక్కు కల్పించి ప్రజల్లో నుంచి నాయకుడు పుట్టుకొచ్చేలా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాంగా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్దే లక్షంగా, చిట్టాచివరి పేదోనికి కూడా ప్రభుత్వ ఫలాలు అందించే లక్ష్యంతో నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి పార్టీ పని చేస్తుందని ముఖ్యంగా దేశ భవిష్యత్ యువత చేతిలో ఆధారపడి ఉందని, స్వామి వివేకానంద చెప్పినట్టు ఉక్కు నరాలు, ఇనుప ఖండరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువత దేశానికి కావాలన్నారు. మేధావులు, యువత అన్ని రంగాలతో పాటు రాజకీయాలలో కూడా రావాలని దేశానికి నిస్వార్థ సేవలు అందించి భారత మాత ఋణం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్, అధికారులు, కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు అవమానం



టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట/ మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జాతీయ జండాకు అవమానం జరిగింది. 75వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ భిక్షపతి త్రివర్ణ పతాకాన్ని తలకిందులుగా ఎగురావేశారు. అక్కడ వున్నా అధికారులు వెంటనే గమనించి క్రిందకు దించి సరిచేసుకోని మళ్ళీ ఎగురవేయడం జరిగింది. ఈ వీడియో వాట్సాప్ గ్రూపులో చక్కర్లు కొడుతోంది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ అఫ్ వార్త - మెండోరా



మండల కేంద్రంలో మండల రెవెన్యూ అధికారి సంతోష్ సాయ గౌడ్ వారి సిబ్బంది అంబేద్కర్ గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు మండల్ కార్యాలయంలో ఎంపీపీ సుకన్య మరియు సిబ్బంది మండల ఎంపీడీవో శ్రీనివాస్ వారి సిబ్బంది పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ యాదవ్ జాతీయ జెండాను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెండా ఎగురవేసి జాతీయగీతం ఆలపించారు. దూదిగాం గ్రామంలో రెసిడెన్షియల్ పాఠశాల తార సింగ్. బాలికల పాఠశాలలో చంద్రశేఖర్. సాంఘిక సంక్షేమ కళాశాల పోచంపాడు శ్రీ సుదర్శన్ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భాన్ని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రథమ ద్వితీయ బహుమతులు ప్రధానం చేశారు.దూదిగాం.. సి ఎస్ ఐ ప్రైమరీ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొని విద్యార్థులను ఉద్దేశించి గణతంత్ర దినోత్సవ దిన సందర్భాన్ని చర్చి ఫాదర్ రేవ్. ఎం. ప్రసాద్ ప్రత్యేక సందేశాన్ని విద్యార్థులకు తెలియపరుస్తూ ఎందరో మహానుభావులు త్యాగఫలమే నేటి ఫలితం అని నేటి విద్యార్థులు రేపటి భావి పౌరులుగ తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులని ప్రతి విద్యార్థి ఉన్నతమైన స్థాయికి రావాలని వివిధ పోటీలలో నిర్వహించిన విద్యార్థులకు బహుమానాలు మరియు మార్చి ఫస్ట్ చక్కగా నిర్వహించినారని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించినారు ఈ కార్యక్రమంలో స్థానిక చర్చ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోచంపాడు లో బ్యాంక్ మేనేజర్ శ్రీ బాలరాజ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసినారు త్యాగఫలమే

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
27-01-2024


# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం




టైమ్స్ అఫ్ వార్త - నిజాంపేట్ మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం చల్మెడ గ్రామంలో రిశిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం 75 వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు భారత మాత, భగత్ సింగ్, జాతి పిత మహాత్మా గాంధీ వేశాధారణలో అలరించారు. బాలబాలికలు కోలాటం ఆటలతో చూడ ముచ్చటగా అందరిని అకట్టుకున్నారు. ఈ ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అట పాటలు, నృత్యాలతో అంగరంగ వైభవంగా జాతీయ జండాను పాఠశాల యాజమాన్యం ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వామీ మాట్లాడుతూ ఈ 75 వ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి పిల్లలే రేపటి భావితరానికి భవిష్యత్తు భాటలు వేసే విధంగా తీర్చి దిద్దుతామని, విద్యార్థుల భవిష్యత్తు పాఠశాల నాలుగు గోడల మధ్య నుండే మొదలవుతుందన్నారు. తల్లితండ్రులు పిల్లల ముందుతరం భవిష్యత్తు గురుంచి ఆలోచించి ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠ శాలకు పంపించాలని, పాఠశాల కుటుంబ సభ్యులను ఉదేశించి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యా యులు, ఉపాధ్యాయునిలు, గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, ఎంపీటీసీ బాలిరెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మనమే గెలుస్తాం

పోచారం శ్రీనివాస్ రెడ్డి....



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనమే నూటికి నూరు శాతం గెలుస్తామని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేవరకు కష్టపడి పనిచేశామని, ఈ విషయాన్ని గల్లి గల్లి కి తిరిగి తాను ప్రజలకు వివరిస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తితో పని చేయాలని, ప్రజలకు మంచి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బారాషా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పోచారం కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# మదర్సా పాఠశాలలో జాతీయ పతాక ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆర్ పి ఐ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ బాబా మదర్సా పాఠశాలలో శుక్రవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ప్రజలకు 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ సిరాజ్, షేక్ సలీమ్, మొహమ్మద్ యూసుఫ్, వైస్ చైర్మన్ అన్వర్ భాయ్, మొహమ్మద్ సమద్, డాక్టర్. సిరాజుద్దీన్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలో

రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల పరిధి ప్రభుత్వ, ప్రయివేట్, కార్యాలయాలలో 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించికొని, వివిధశాఖల అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు. మాక్లూర్ గ్రామపంచాయతీ ఆవరణలో స్థానికసర్పంచ్ అశోక్ రావు,అలాగే సొసైటీలో సిఇఓ సంతోష్. పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యయులు, ఐకేపీలో ఏపిఓ అనిల్,త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.జాతీయగీతాన్ని ఆలపించి వందనం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సుదీర్ రావు, మండల సముదాయ కార్యలయ ఎండిఓ ఆవరణలో ఎండిఓ శ్రీమతి క్రాంతి, జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. అలాగే తహసీల్దార్ షబ్బీర్ ఎం ఆర్ ఓ కార్యలయం ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసులనుంచి గౌరవవందనం స్వికరించారు. ఈ కార్యక్రమములో వీరితోపాటు ఎంపీపీ మాస్తా ప్రభాకర్, ఎ పి ఎం ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మండల స్థాయి,గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు హాజరయ్యారు.పలు శాఖల కార్యాలయాల వద్ద మహాత్మా గాంధీ,అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గోపాలకృష్ణ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ మోతిసింగ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై విక్రమ్ అలాగే మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు జాతీయ జండాను ఆవిష్కరించారు.మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సహకార సంఘాల వద్ద సొసైటీ చైర్మన్ లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు,అంగన్వాడీ కేంద్రాల్లోఎడపల్లి మండల కేంద్రంలోని సాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం గ్రామస్తులకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... బ్రిటిష్ పాలనలో మగ్గిన భారతీయులకు, ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందన్నారు. స్వపరిపాలన కోసం 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చారని,1950 జనవరి 26 నుంచి రాష్ట్రపతి ప్రధాన పౌరుడిగా భారత దేశ పాలన మొదలైందని అన్నారు. భారత దేశం సర్వసత్తాక సార్వభౌమత్వ దేశంగా మారిందని,ఫలితంగా మరే దేశమూ మనల్ని కంట్రోల్ చేసే పరిస్థితి లేకుండా పోయిందని చెప్పారు. పలు ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు.అలాగే పలు ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

# రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నగరంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిజామాబాద్ నగరంలో అఖిల భారత రైతు కూలి సంఘ ఇఫ్టు, పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ట్రాక్టర్ మరియ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చాడని, దానిని దేశ రాజధానిలో రైతుల ఆందోళనల ఫలితంగా వెనక్కి తీసుకున్నారని, రైతుల ఆత్మహత్యలు అరికట్టేందుకు కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలని,రైతులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని పగడ్బందిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇఫ్టు జిల్లా అధ్యక్షుడు బి. భూమన్న మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ను అపాలని, నిత్యవసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దేశెట్టి సాయిరెడ్డి, సూర్య శివాజీ, ఖాజా మోహినుద్దీన్, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, జె పి గంగాధర్, భారతి, దేవస్వామి, గంగన్న, బన్సీ, ప్రిన్స్, వంశీ, ఎల్లప్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేరు సంఘం కార్య వర్గం ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని మేరుసంఘ భవనంలో శుక్రవారం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వీటూరి హను మాన్లు. ప్రధాన కార్య దర్శిగా రాచర్ల వారు వెంకటి. కోశాధికారిగా సంఘ లింగం. కార్యదర్శులుగా. పెండ్యాల వీరేందర్. కొత్తూరు సురేష్ .గోరువంతు సాయినాథ్. నోముల మధుసూదన్ .అంబికా సురేష్. సంఘీ సాయిలు. న్యాయ సలహాదారుడుగా కొత్తకొండ భాస్కర్. సలహాదారులుగా. సింగ్ ఏ వార్ హనుమాన్లు. కొత్తకొండ దేవదాస్ .సంఘ తమన్న. కార్యదర్శులుగా. సంఘ వెంకటేశం ఎ ను వార్ ఆంజనేయులు. రేణిగుంట గంగాధర్ .గంధం శివ .సింగ్ ఏ వార్ శ్రీకాంత్. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఎగిసిన మువ్వన్నెల జెండా

టైమ్స్ ఆఫ్ వార్త - వెల్దుర్తి




వెల్దుర్తి మండల పరిధిలోని బండ పోసానుపల్లి ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచులు తిరుమల నరేందర్ రెడ్డి ,నూనె నారాయణ ,విద్యా కమిటీ మాజీ చైర్మన్ నూనె రమేష్ తదితరులు మాట్లాడుతూ చక్కటి క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని ,సేవా భావంతో ముందుకెళ్లాలని కోరారు. పదో తరగతి ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలని వారు కోరారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ కార్యక్రమాలు గ్రామస్తులను ఆకర్షించినాయి .కార్యక్రమాల అనంతరం ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. కార్యక్రమానికి దాతలు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయాన్ని అందించారు .వారికి ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,ఉపాధ్యాయులు సిద్ధిరాం గౌడ్ , కొండల్ రెడ్డి, అమీరుద్దీన్ ,శ్రీనివాస్ స్వప్న ,బీరుకొండ, బసవరాజు, ఖదీర్ పాషా ,కిరణ్ ,మేన,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమానికి బండ పోసానిపల్లి, రామాయపల్లి, చెట్టుపల్లి తదితర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# హెల్మెట్ వాడకంపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



ద్విచక్ర వాహన దారులు హెల్మెట్లు ధరించే విధంగా, విద్యార్థులు తమ తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని ఏఎస్ఐ జగదీష్ చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవాని పుర స్కరించుకొని, స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద విద్యార్థులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. విద్యార్థులు హెల్మెట్ వాడకంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో ఘనంగా

75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:




శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దత్తన్న జ్యోతి ప్రజ్వలన గావించి పతాక ఆవిష్కరణను గావించారు. అందులో భాగంగా సత్య నారాయణ మాట్లాడుతూ నిజా యితీగా ఉంటూ శ్రీ రామునికి ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఆదర్శంగా ఉండాలని వివరించారు. వక్త పక్కి శ్రీనివాస మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ వ్యక్తిత్వ నిర్మాణానికి శిశు మందిర్ పనిచేస్తుంది మిగతా సబ్జెక్ట్స్ అన్ని బయట పాఠశాలలో కూడా లభిస్తాయి కానీ ధైర్యం సాహసం నిజాయితీగా పనిచేసే వాళ్లను శిశుమందిర్ తయారుచేసి పంపుతుంది అవినీతి జరగకుండా చూస్తూ పనిని పూర్తి చేస్తుంది ఆర్ఎస్ఎస్ ఇంకా త్వరలో మధురలో శ్రీకృష్ణ మందిరాన్ని కూడా ఎలాంటి గొడవలు లేకుండా ముందుకు వెళ్తాం అని చాలా చక్కటి విషయాలను వివరించారు. సమాజం కొరకు ఆంగ్లం మాధ్యమాన్ని ప్రారంభించాము. సిద్ధాంతం కానప్పటికీ ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందిస్తూ అవినీతి లేని సమాజాన్ని తయారు చేయడానికి ఎల్లవేళలా పనిచేస్తూ ఉంటాం అని తెలియజేశారు. తదుపరి విద్యార్థులు వివిధ ప్రదర్శనలు ప్రదర్శించారు. కోలాటం డంబుల్స్, పిరమిడ్స్, నియుద్ధ, విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రబంధ కారిని సభ్యులు, పూర్వ విద్యార్థులు, పోషకులు, ప్రధాన చార్యులు, ఆచార్యుల బృందం విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# మాక్లూర్ ఎండిఓకు ప్రశంసా పత్రం.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల అభివృద్ధి అధికారిని శ్రీమతి క్రాంతి, జిల్లాకలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 2023 -24 సంవత్సరము, మాక్లూర్ మండల ములో తమ అమూల్య మైన ఉత్తమ సేవలందించి నందుకు ఈ ప్రశంసా పత్రాన్ని ఆమే అందుకున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
27-01-2024


# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:**
పట్టణంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ప్రజలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పి శశికళ , మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగుర వేయగా ముఖ్య అతిథులుగా మండల జడ్పిటిసి వేల్పుల రవి , మండల ఎంపీపీ గుర్రం మంగ గౌడ్, వైస్ ఎంపీపీ లౌడం రాజ్ కుమార్, కో ఆషన్ సభ్యుడు నసీరొద్దీన్ లు హాజరయ్యారు. అదేవిధంగా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటి ప్రత్యేక అధికారి, జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ నరేందర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ మహేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, పట్టణ ఎస్ఐ పి చంద్రకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీలు, వర్తక, వాణిజ్యసంఘాలు, స్వచ్ఛంద, ఇతర సంఘాలు, పట్టణ ప్రజలు వాడవాడలా, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో కల సంజయ్ గాంధీ విగ్రహం వద్ద జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి నయీం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కాంగ్రెస్ నాయకులు నూకల రమేష్, సోత్కు సుదర్శన్ లు హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వేడుకలు నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు చేశారు. అదేవిధంగా మండలంలోని చిర్రకుంట గ్రామంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, గ్రామ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్యలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని టిఎన్టియుని కార్యాలయంలో టిడిపి పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు బి.సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు కాగా పట్టణ ఇంచార్జ్ వాసాల సంపత్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్ జయ, మండల మహిళా అధ్యక్షురాలు సుగుణ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

బిజెపి ఆద్వర్యంలో పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి ఆధ్వర్యం లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బిజెపి చెన్నూరు అభ్యర్థి దుర్గం అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చగా, చెన్నూరు అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, బిజెపి, బిఎంఎస్, జనసేన నాయకులు హాజరయ్యారు. ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఐఎన్టీయుసి ఆద్వర్యంలో యూనియన్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి , ఏఐటియుసి కార్యాలయంలో బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, సిఐటియు కార్యాలయంలో బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామిలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో క్లబ్ అధ్యక్షుడు చందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో పట్టణ కన్వీనర్ మొయ్య రాంబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇటీవల ప్రకటించిన ఫలితాలలో పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికైన పాఠశాల పూర్వ విద్యార్థులు అజ్మీరా సాయితేజ, సిరిపురం అఖిల,ఎన్ సాయి కళ్యాణ్,సాయి లత లను పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

## సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఇంటిపై దాడి

### చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : దుబాస్ రాములు డిమాండ్



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు .ఈ ప్రెస్ మీట్ ను ఉద్దేశించి సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ ఈ నెల 24.వ తేదీ బుధవారం రాత్రి సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ కుటుంబం పై కొంతమంది వ్యక్తులు దాడి చేయడం, ఇంటిపై రాళ్లు రావడం సరైనది కాదని కారకులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ ఎదుగుదలని ఓర్వలేని కొన్ని అసాంఘిక శక్తులు ఈ అరాచక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. సంబంధిత పోలీసు యంత్రాంగం విచారణ చేసి, దాడికి పాల్పడ్డ వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆయన తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో ఏ ఐ టి యు సి డివిజన్ కన్వీనర్ డి శంకర్,రాపర్తి సాయిలు,ధర్మం, గంపల సాయిలు, భూమయ్య, హనుమాన్లు, విట్టల్, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్లం గ్రామ ఎస్సీ కాలనీ పాఠశాలలో బహుమతులు పంపిణి

### రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కమటాల శ్రీనివాస్ రెడ్డి....



**టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:**
బాన్సువాడ గ్రామీణ మండలంలోని బోర్లాం గ్రామంలో గల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 75. వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలలో ఎస్సి కాలనీ ప్రాథమిక పాఠశాల లో అట పోటిలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల అందజేసిన రెడ్ క్రాస్ సొసైటీ బాన్సువాడ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బోర్లం సర్పంచ్ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరాం, ఎస్ ఎం సి చైర్మన్ సత్యవ్వ ,వార్డ్ సభ్యులు పూజం జీవన్, మన్నె నాగభూషణం, ఎర్రోళ్ల బాలు, గుల దుర్కి గంగాధర్, దళిత సంగం నాయకులు మన్నె చిన్న సాయిలు, నల్లోళ్ల సాయిలు, డాక్టర్ సాయిలు, జగ్గా ఆనంద్, జోగోళ్ళ మోహన్, కొత్తపల్లి సాయిలు, దొంతుల నరేష్, రంజిత్, డి. నగేష్,
బోర్లం గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు యువకులు..తదితరులు పాల్గొన్నారు.

## వాణి విద్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**
సదాశివనగర్ మండలం ఉత్నూర్ గ్రామంలోని టెక్నో వాణి విద్యాలయం పాఠశాలలో 75 వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ పార్శి శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. అందరూ కలిసి జాతీయ గీతం ఆలపించి వందనం చేశారు. ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రదర్శనలు, సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమన్, మేనేజ్మెంట్ జగన్, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## బోర్లంలోని విలేజ్ పార్క్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన

### ఎంపీటీసీ సభ్యురాలు పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి...



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
75వ గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని శుక్రవారం బాన్సువాడ గ్రామీణ మండలం బోర్ల గ్రామంలో విలేజ్ పార్క్ వద్ద గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోలశ్రావణి దేవేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డి ,ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్ ,ఈవో సాయికుమార్ ,వార్డ్ మెంబర్లు ,హర్షద్ ఖాన్ ,జీవన్, ఎర్రోళ్ల బాలు మన్నె నాగభూషణం ,గ్రామ పెద్దలు మమ్మాయికాయిరాం ,సింగర్ సంతోష్ అనిల్ ,షేక్ మహబూబ్ ,గొబ్బురు జనార్దన్ రెడ్డి కమ్మరినర్సింలు ,సతీష్ గౌడ్ ,వేణుగోపాల్ రెడ్డి ,సయ్యద్ మంజూరు ,టేకుల మొగులయ్య మంద సాయిలు,గడ్డి సాయిలు ,గుజ్జరి రంజిత్ కుమార్ ,సాదా పవన్ ,సయ్యద్ ని సార్ జుబేర్ ఖాన్ సమీర్ సబీర్ ఇమ్రాన్ ,అఫ్రోజ్ ,వివిధ యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, తదితరులు, పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి ప్రాథమిక పాఠశాల హరిజనవాడ ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు.



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
భిక్కనూరు మండలంలోని ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోపికృష్ణ.ఉపాధ్యాయురాలు సంగీత కుమారి.సంధ్య.సిఆర్పి ఈశ్వర్.రాజేందర్.స్కూల్ చైర్మన్ రాచకొండ కవిత.75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయుడు జెండాను ఆవిష్కరించారు.అందరూ కలిసి జాతీయ గీతం ఆలపించి వందనం చేశారు.ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.విద్యార్థుల ప్రద ర్శనలు. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్ద మల్లారెడ్డి బాలుర పాఠశాలలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు తన్నీరు శ్రీధర్ రావు , గ్రామ సర్పంచ్ లక్ష్మీ రాజ లింగం, ఎంపీటీసీ సభ్యుడు కోడూరు సాయి గౌడ్. మంజుల రాములు. సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్. ఉపాధ్యాయులు అనిల్ కుమార్. జోష్ణ ప్రియా. రవీందర్ రెడ్డి. అర్చన రాజు బహుమతులు ప్రధానదాత పాపనోళ్ళ స్వామి. పట్లూరి హనుమంత్ రెడ్డి. అయోధ్య ట్రస్ట్ అధ్యక్షులు బండి గణేష్. గ్రామ ప్రజలు మరియు యూత్ సభ్యులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## సైంటిస్టులు సన్మానించిన రామదండు సభ్యులు

**టైప్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
ప్రముఖ సైంటిస్ట్ పైడి ఎలా రెడ్డిని రామేశ్వర పల్లి గ్రామ దండు సభ్యులు సన్మానించారు. ఇటీవల అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని రామేశ్వర పల్లి గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అన్నదాన కార్యక్రమానికి సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి ముందుకు వచ్చి మూడు క్వింటాల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను రామదండు సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు.



## ఏఎంఓ కేశవపట్నంకి ప్రశంసా పత్రం అందించిన కలెక్టర్



**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**
జిల్లా ఎకడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం రవి కుమార్ కి ఉత్తమ ప్రశంసా సేవా పత్రాన్ని కలెక్టర్ గౌతమ్ నుంచి అందు కున్నారు .ఎఫ్ ఎల్ ఎన్ ,ఉన్నతి ,లక్ష్యఅమల పరచటంలో రాష్ట్ర స్థాయిలోనే ప్రతిభ కనబరిచి నందుకుగాను ఈ ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందు కున్నారు. రవి కుమార్ను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, విద్యాశాఖ సిబ్బంది ,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి. ఈ కార్య క్రమంలో బాన్సువాడ ఆర్డీవో భుజంగరావు, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు డి. అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, ఎంపీపీ దొడ్ల నీరజా వెంకట్రామి రెడ్డి, జెడ్పిటిసి పద్మా గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఎర్వల కృష్ణా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు, ప్రభుత్వ శాఖల అధికారులు. పాల్గొన్నారు.



## మిల్క్ సొసైటీ ఆవరణలో జెండా ఆవిష్కరించిన చైర్మన్



**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**
బిక్కనూరు మండల మిల్క్ సొసైటీ ఆవరణ లో శుక్రవారం ఉదయం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మిల్క్ మండల సొసైటీ చైర్మన్ లోహిత్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిల్క్ సొసైటీ సభ్యులు పెద్ద బచ్చ గారి నరసింహారెడ్డి. ఎంపీపీ గాల్ రెడ్డి. సర్పంచ్ తునికి వేణు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి. బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అంబల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-01-24)ffFB_times of varha main (13-2).qxd 1/27/2024 6:07 AM Page 6



# రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలి

**సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్**

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:





సింగరేణి సంస్థ ఇప్పటివరకు అనేక ఒడిదొడుకులను అధిగమించి, స్థిరత్వంతో అడుగు ముందుకు వేస్తుందని, సింగరేణి ఉద్యోగులు, అధికారులు అందరూ సమిష్టిగా శ్రమించి, రక్షణతో కూడిన ఉత్పత్తిని ఉత్పాదకతను సాధించాలని ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ తెలిపారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గనులు, విభాగాలలో సింగరేణి ఉన్నతాధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వేడుకలు నిర్వహించారు. ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఏరియా జిఎంఏ మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలను సైతం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం ఏ మనోహర్, ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా గాంధీజీ, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏరియా ఎస్ అండ్ పిసి సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది, రెస్క్యూ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకత సంక్షేమాల గురించి వివరించారు. అనంతరం 12మంది ఏరియా ఉత్తమ కార్మికుల దంపతులను ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంస్కృత ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన చేసిన పాఠశాల విద్యార్థులకు సైతం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ అధ్యక్షుడు పైడిశ్వర్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైసీఎంఓ డాక్టర్ ఉష, జిఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఏరియా ఉన్నతాధికారులు, అన్ని గనుల, విభాగాల అధికారులు, సంక్షేమ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచికి సన్మానం



టైమ్స్ అఫ్ వార్త వెల్దుర్తి

మండల పరిధిలోని. బండ పోసానిపల్లి సర్పంచ్ తిరుమల నరేందర్ రెడ్డిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండ పోసాని పల్లి ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి తోడ్పడినందుకుగాను సర్పంచిని ఘనంగా సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఉపాధ్యాయులు సిద్ధ రామ గౌడ్,అమీరుద్దీన్, స్వప్న, బీరుకొండ,శ్రీనివాస్,ఖదీర్ పాషా కిరణ్ కుమార్ బసవరాజు,మేన,మాజీ విద్యా కమిటీ చైర్మన్ నూనె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని పాడిగేదే మృతి



టైమ్స్ అఫ్ వార్త -ఎడపల్లి

గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓపాడిగేదే మృతి చెందిన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన కంజరి ఓం ప్రకాష్ అనే రైతుకు చెందిన పాడి గేదె గురువారం రాత్రి నుండి ఇంటికి రాకుండా పోయింది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆపాడి గేదె మృతి చెందింది. విషయం తెలుసుకున్న పాడిగేదే యజమాని ఘటనపై ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## టాస్క్ ఫోర్స్ అధికారుల మెరుపు దాడి

**జె సి పి,తిప్పర్లు సీజ్. ఒకరి అరెస్ట్.**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మాదపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలింపులో దాడి చేసిన ఘటన వెలుగు చూసింది.విశ్వనియా సమాచార ప్రకారం మాదాపూర్ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా,అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమాచారకారం, కమిషనర్ ఆఫ్ పోలీస్ కల్మేశ్వర్ సింగన్వార్ ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యములో దాడి చేసి, 1 జేసీపీ ని,అలాగే 4 టిప్పర్లను,2 ట్రాక్టర్లను,30 తిప్పర్ల అక్రమ ఇసుకను సీజ్ చేసినట్లు విశ్వనియ సమాచారం. అలాగే ఒకరిని అరెస్ట్ చేసి మాక్లూర్ పోలీస్ స్టేషన్లో అప్పజెప్పారని సమాచారం.ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ తోపాటు సి ఐ అజయ్ బాబు, సిబ్బంది శుధాకర్, శంకర్, భూషణ్, యున్నారు.ఇంకాపూర్తి సమాచారం తెలియాల్సి యుంది.

## సీపీఎం సీనియర్ నాయకుడు వర్దెల్లి రాములు మృతి

టైమ్ ఆఫ్ వార్త - సూర్యాపేట ప్రతినిధి



తుంగతుర్తి మండలం కరివిరాల కొత్త గూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు వర్దెల్లి రాములు (79) శుక్రవారం ఉదయం 3 గంటలకు మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైద్రాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ కన్ను మూశారు. ఆయన 1978 లో తుంగతుర్తి రైతుసేవా సహకార సంఘం చైర్మెన్ గా పనిచేశారు. కొత్తగూడెం గ్రామంలో సీపీఎం నిర్మాణం కోసం ఎనలేని కృషి చేశారు. ఈ క్రమంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని భౌతిక దాడులకు కూడా గురయ్యాడు. వర్దెల్లి రాములు గారి అంత్యక్రియలు మధ్యాహ్నం 2 గంటలకు స్వగ్రామం కరివిరాల కొత్తగూడెంలో జరగనున్నాయి.

## సోల్లేటి రాజారెడ్డి మరణం బాధాకరం



టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, ట్రస్మా రాష్ట్ర నాయకుడు సోల్లేటి రాజారెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించడం బాధా కరమని చెస్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చందరంగం క్రీడా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరవలేనివని, ఆయన హయాంలోని 2003లో పట్టణంలో గురుదాస్ గుప్తా మెమోరియల్ రాష్ట్ర స్థాయి టోర్న మెంట్ నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.రాజారెడ్డి తమ మధ్య లేక పోవడం దురదృష్ట కరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని వేడుకున్నారు. రాజారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చద రంగం అసోసి యేషన్ సిరాజ్ ఉర్ రహమాన్,ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, జిల్లా కోశాధికారి సమ్మిరెడ్డి,లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల చైర్మన్ దామర్ల సిద్దయ్య, జిల్లా ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రావు(రెవిలేషన్ స్కూల్), చీఫ్ ఆర్బిటార్ అంబాల కల్పన తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకల సాంస్కృతిక కార్యక్రమాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త





గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వైభవపేతంగా జరిగాయి. జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని అద్వితీయమైన ప్రదర్శనలు ఇచ్చి వీక్షకులను అలరింప చేశారు. అద్వితమైన ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సవ్, డేవిడ్ జడ్పీ సీఈవో రమాదేవి డి ఆర్ డి ఎ పి డి సన్యాసయ్య జిల్లా అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్ర రామచంద్రు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.భారతదేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 నుంచి ప్రతి ఏడాది జనవరి 26 ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా జనవరి 26, 2023న భారతదేశం తన 75వ రిపబ్లిక్ డేని జరుపుకుంది.జనవరి 26, 1950న రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభ సందర్భంగా స్మరించుకుంటూ గౌరవించుకుందాంహో ఈ కార్యక్రమంలో మహిళా మండలి నాయకురాలు సత్తమ్మ గ్రామశాఖ అధ్యక్షులు జలందర్ ఎన్ఎస్‌యు అధ్యక్షులు అంజి, సోమయ్య, తీగల శ్రీనివాస్,వెంకన్న, అంజయ్య, సతీష్ ,రవి, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ డివిజన్ వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మాజీ స్పీకర్, ఎమ్మెల్యే**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





బాన్సువాడ డివిజన్ వ్యాప్తంగా శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ భుజంగరావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ నీరజ వెంకటరామిరెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వరప్రసాద్, డిఎస్పి కార్యాలయం వద్ద డిఎస్పి జగన్నాథరెడ్డి, మార్కెట్ కమిటీలో ఏఎంసీ చైర్మన్ నేరే నర్సింలు, మున్సిపల్ కార్యాలయం, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా, పోలీస్ స్టేషన్, అటవీశాఖ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, ఆయా పార్టీల కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు బహుమతుల ప్రధానం.ఆయా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి అలాగే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా పాఠశాలల్లో వివిధ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

## ఆర్ఆర్ హైస్కూల్ లో 75వ గణతంత్ర దినోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని పాల్వంచ మండల కేంద్రంలోని ఆర్ఆర్ హైస్కూల్ లో 75 వ గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం విద్యార్థుల ఆటపాటలతో వివిధ వేషదారణలతో అందరినీ ఆకట్టుకునే విధంగా దేశం గొప్పతనం తెలిసే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లలకు చదువులతో పాటు అన్ని రంగాల్లో వారు ఉండాలనే విధంగా ఆర్ఆర్ హైస్కూల్ వారు నృత్యాలు చేయడం, సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుండాలనే ఆలోచనలో ఉండాలని ఉపాధ్యాయ బృందం వారికి తగిన శిక్షణ ఇచ్చి, భవిష్యత్తులో వారు మంచి దారిలో ఉండే విధంగా చూస్తున్నామని తెలిపారు.

## ఏనుగు రవీందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడలోని ఏనుగు రవీందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం తరపున 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాసాని శేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ భారత దేశం సర్వసత్తాక గణతంత్ర దేశంగా అవతరించి 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.దేశంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడి దేశ ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందజేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు రత్నకుమార్ , కొత్త కొండ భాస్కర్ , అలిబిన్ అబ్దుల్లా ,పట్టణ మైనార్టీ అధ్యక్షులు అఫ్రోజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ రెడ్డి , నార్ల రఘు , గుడాల నగేష్ , నాగరాజు , అహ్మద్ , సంజీవ్ రెడ్డి , తులసిరామ్ ,అజీమ్ , రహీం నార్ల రగు, మాజీ వార్డు సభ్యులు సలీం, అక్బర్, తోపాటు బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



నర్సింహుల పేట మండలం బొజ్జన్న పేట గ్రామంలో అదుపు తప్పి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సింగారం గ్రామానికి చెందిన చెరుకు సురేష్ (27)అనే వ్యక్తి బొజ్జనపేట గ్రామ శివారు నుంచి మట్టి తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడడంతో ట్రాక్టర్ డ్రైవర్ సురేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు..

TIMES OF VARTHA (27-01-24)ffFB_times of varha main (13-2).qxd 1/27/2024 6:07 AM Page 7



## రెపరెపలాడిన మూడు రంగుల జెండా

**తుంగతుర్తిలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండలంలో 75 వ గణతంత్ర దినోత్సవంలో సివిల్ కోర్టు యందు జడ్జి జె. ప్రశాంతి జండాని ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో యాదగిరి రెడ్డి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భీమ్ సింగ్. ఎంఈఓ కార్యాలయంలో బోయిన లింగయ్య, ఏపిఎం నరసయ్య జెండా ఎగరేశారు. ఏపీవో కార్యాలయంలో అగ్రికల్చర్ ఏడి జగ్గు నాయక్. ఆప్కారి సిఐ బాలు నాయక్ జెండాలు ఆవిష్కరించారు. 26జనవరి 75 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జెడ్ పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం యాకన్న పలువు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం జండా ఆవిష్కరించారు. మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ సిబ్బంది జెండాను ఎగరవేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ సెక్రెటరీ జెండా ఎగరవేశారు. అంబేద్కర్ భవనం వద్ద జెండాను ఎగరవేశారు పలు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వారి సిబ్బంది 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.

## ఎస్సీ కాలనీ అంబేద్కర్ యూత్, జంబావంత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో

**75 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు**



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

జనవరి 26 తుంగతుర్తి మండలకేంద్రంలో అంబేద్కర్ యాత్ కొత్త కాలనీ అధ్యక్షులు కొండగడుపుల వెంకటేష్ , జాంబవంత యాత్ పాత కాలనీ అధ్యక్షులు పడమటి మధు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ యూత్ క్లబ్ కు తుంగతుర్తి స్థానిక - 2 చెరుకు సృజన పరమేష్ ఆర్థిక సహాయంతో 12 కుర్చీలను బహుమతిగా అందజేశారు. తదనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్లో పిల్లలకు అంబేద్కర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం జరిగింది. ఇట్టి క్రీడలకు ప్రథమ బహుమతుల దాతగా తడకమల్ల అనిల్ దీపిక, ద్వితీయ బహుమతుల దాతగా క్రీ:శే బొజ్జ పద్మ సత్తయ్య జ్ఞాపకార్థంగా బొజ్జ సాయికిరణ్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 2 చెరుకు సృజన పరమేష్, మాజీ అధ్యక్షులు బొం కురి శ్యాంసుందర్ మల్లెపాక వెంకన్న ఇరుగు సురేష్ గడ్డం నరేష్ బొజ్జ సాయికిరణ్ బొంకూరి సురేష్ పోలేపాక రాజేష్ కొండగడుపుల శ్రీకాంత్ తడకమళ్ళ అనిల్ ఏపూరి మహేష్ జాంబవంతు యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు సురేష్, మల్లేష్ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జనవరి 26 సందర్భంగా శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు.ఉదయం 8 గంటలకు సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్, డేవిడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి కలెక్టర్ అద్వైత్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు.తదనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 9 గంటలకు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ శాఖ వారి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పరేడ్ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అభివృద్ధిపై రూపొందించిన ప్రగతి నివేదికను చదివి వినిపించారు.తదనంతరం స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు.జిల్లాలో ఉత్తమ సేవలందించిన 184 మంది అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. వివిధ పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింప చేశాయి.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి పథకాలపై ఏర్పాటుచేసిన 17 స్టాల్స్ ను కలెక్టర్ సందర్శించే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి రవికిరణ్, జిల్లా అధికారులు పోలీస్ శాఖ అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఉపాధ్యాయుల భవనంలో పెన్షన్ ఆర్ట్స్ పితామహుడు

# డిఎస్ నకార విగ్రహ ప్రారంభోత్సవం

**శాసనసభ్యులు మందుల సామేల్...**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల పరిధిలోని పెన్షనర్స్ భవనంలో మండల పెన్షనర్స్ అధ్యక్షులు పోలవరపు సంతోష్ ఆధ్వర్యంలో ఈరోజు పెన్షనర్స్ పీతామాహులు డిఎస్ నకార విగ్రహాన్ని ప్రారంభోత్సవం చేసిన ముఖ్య అతిథులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌ని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ సంఘ సభ్యులు సుదర్శన్ రెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రిటైర్డ్ అయిన పెన్షన్ దార్లకు ఆరోగ్య భీమా సౌకర్యాలు ప్రభుత్వం మంచి హాస్పిటల్ లో కల్పించాలని కోరనైనది. అదేవిధంగా పెన్షనర్లకు డిఏ పెంచాలని మా సమస్యలు ఇంకా కొన్నిటిని శాసనసభ్యులు మందుల సామేల్‌కి తెలియపరుస్తూ జిల్లా మంత్రికి తెలియపరుస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన శాసనసభ్యులు మందుల సామెల్ పెన్షన్ వాళ్ళతో మాట్లాడుతూ మీరు చెప్పిన సమస్యలు పరిస్కారం అయ్యే విధంగా నా వంతు సహకారం మీకు ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏ ప్రభుత్వ ఉద్యోగులైన సరే ఉపాధ్యాయులు అంటేనే నాకు చాలా ఇష్టం ఎందుకంటే మీరు ఎంతో మందిని డాక్టర్లను లాయర్లను ప్రభుత్వాద్యోగాలాలలో పనిచేస్తున్నారంటే విద్యార్థి దశనుండి వారిని సాన పట్టి వివిధ శాఖలకు పంప్పే ఒక పదునైన ఆయుధం ఒక ఉపాధ్యాయుడే విద్యార్థులను మంచి పౌరులుగా క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం చాలా గర్వకారణం అన్నారు. మీ ఉద్యోగ సేవలు మరువలేని అన్నారు మీరంతా కృషితోనే దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. అందరూ చదువుకొని విద్యావం తులు అయినప్పుడు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు మంచి హోదాలో చదువుకొని ఉద్యోగాలు పొందినప్పుడు మన గురు వులు ఎవరు వారు ఆనాడు చెప్పిన చదువులతో మనమంతా మంచి హోదాలో ఉద్యోగంలో ఉన్నామని గ్రహించినప్పుడే ఉపాధ్యాయ వృత్తికి చాలా గౌరవం నేటి పౌరులే రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడం ఒక ఉపాధ్యాయుల వలన అవుతుందన్నారు. ఈరోజు మీరు వృద్ధులు 80 సంవత్సరాల దాటి మీ రిటైర్డ్ జాబులతో జీవనం గడుపుతున్నారు అంటే మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మీరంతా ఐకమత్యం తో ఈ మండలంలో ఒక ఉపాధ్యాయ సంఘం తరపున కాకుండా అన్ని శాఖల రిటైర్డ్ జాబర్స్ ఇంత పెద్ద భవనం దాతగా ముందుకు వచ్చిన తుంగతుర్తి సంకినేని బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నామన్నారు వారు కొన్ని సంవత్సరాల నుండి ఈ ప్రాంత బిడ్డలుగా ఎంతోమంది మాకు విద్యను నేర్పిన గురువులుగా మంచి పేరు తెచ్చుకున్న పెన్ష నర్స్‌గా ఉండడం చాలా గర్వకారణం అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావు ఫన్షనర్స్ రాష్ట్ర సంఘ సభ్యులు ఓరుగంటి సత్యనారాయణ కే రవీందరరెడ్డి.యాదగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రావు.దొంగరి గోవర్ధన్ కాసం మల్లయ్య ఆకారం రాములు తాళ్ల పెల్లి యాదగిరి విజయమ్మ అంతయ్య. పలువురు మండల పెన్షనర్స్. పాల్గొన్నారు

## లకారం బండ్ ఎన్టీఆర్ పార్కులో సాంస్కృతిక కార్యక్రమాలను తిలికించిన

**జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం లకారం బండ్ ఎన్టీఆర్ పార్కులో అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ దంపతులు, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్ దంపతులు, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ దంపతులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరిని అలరించాయి. పాఠశాల చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు వీక్షకుల కళ్ళు కట్టిపడేసాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత,రాజ్యాంగం రచించుకొని,ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని అన్నారు.రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26న గణతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు పునాదివంటివని, ఎన్నికలతో ప్రజలను పాలించేవారిని, ప్రజలే ఎన్నుకుంటారని అన్నారు.ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించుకున్నామని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికలు అర్హత ఉన్న ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందాలని, ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరు తమ ఓటును స్వేచ్ఛగా, స్వతంత్రంగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం



టైమ్స్ అఫ్ వార్త - కూసుమంచి

పీఎస్ ఆర్ లీగ్-1 పేరిట సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతలకు మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బహుమతులను అందజేశారు. శుక్రవారం కూసుమంచి లోని క్యాంప్ ఆఫీస్ లో ప్రథమ బహుమతి రూ.20,116ను నేలకొండపల్లి ఎన్ సీ సీ క్లబ్ వారికి ప్రదానం చేశారు. ద్వితీయ బహుమతి రూ.15,000లను మంచి గ్రౌండ్ టీం నేస్తం వెల్ఫేర్ సొసైటీ వారికి, తృతీయ బహుమతిగా రూ.5000 చొప్పున సంయుక్త జట్లుగా గైగోళ్లపల్లి, చెరువు మాదారం జట్లకు, నాలుగో బహుమతిని ఎర్రగడ్డ తండా జట్టుకు అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మూడు మండలాల స్థాయిలో టోర్నీని విజయవంతం చేసిన నిర్వాహకులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, తిరుమలాయపాలెం ఎం పీ పీ బోడా మంగీలాల్, కాంగ్రెస్ నాయకులు కలీం, పెండ్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

జర్నలిస్టులు ప్రజల సమస్యలను తమ పత్రికల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి జర్నలిస్టులకు సూచించారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 3 లో భూ పోరాట గడ్డపై జాతీయ తెలుగు దినపత్రిక రాజకీయన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సీనియర్ జర్నలిస్టు వీరమల్ల లింగయ్య గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి రాజకీయన్ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. రాజకీయన్ దినపత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత,అందోజు నిఖిల్,సిపిఐ పార్టీ శ్రేణులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**75 వ ఘనతంత్ర వేడుకలలో కాంగ్రెస్ నేత షేరి సతీష్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేరి సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు.భారత 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం లోని కె పీ హెచ్ బీ కాలనీ రోడ్ నెంబర్ 1లో మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను షేరీ సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులైన గాలి బాలాజీ, టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, యస్ సి సెల్ ఫని,రాజేష్ గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం షేరీ సతీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు,కార్యకర్తలకు, నాయకులకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ భారత రాజ్యాంగం జనవరి 26 1950 లో అమలులోకి వచ్చిందని, దేశానికి స్వాతంత్రం వచ్చిననాటికి స్వంత రాజ్యాంగం లేదని డా బీఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్పల్లి ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి ప్రజలకు మేలు జరిగేలా చూస్తామని భారత రాజ్యాంగా పరంగా కూకట్పల్లి ప్రజలకు వారి హక్కులు నెరవేరే విధంగా కాంగ్రెస్ పార్టీ తరఫున మా వంతు సహాయ

TIMES OF VARTHA (27-01-24)ffFB_times of varha main (13-2).qxd 1/27/2024 6:07 AM Page 8



## జేయన్‌టీయు యూనివర్సిటీ ఆవరణలో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

జే యన్ టీ యు యూనివర్సిటీ ఆవరణలో జరిగిన 75వ గణ తంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ మంజూరు హుసేన్ రెక్టర్ డాక్టర్ గోవర్ధన్ కాలేజీ యూనివర్సిటీ చెందిన పలువురు ప్రొఫెసర్లు అధికారులు, అన్ని డిపార్ట్మెంట్ ల టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగస్తులు పలువురు పొరుగు సేవ ఉద్యోగులు పాలొగొన్నారు.పతాకావిష్కరణ చేస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి గత కొన్ని సంవత్సరాల ల్లో యూనివర్సిటీ అనేక రంగాల్లో అభివృద్ధిచెందింది అనేక సందర్భల్లో మనం చాలా ముందు ఉన్నాము.మనం చేసింది, చేస్తున్నది, చాలా కొద్ది గా మాత్రమే కాని, మనకు మనమే పోటీ పడి పలు విషయాల్లో విజయం సాధ్యం అన్న విషయం మాత్రం మనం మరువ రాదు , సాంధించిన దానికి తృప్తి పడకుండా ఇంకా కొత్త క ఆవిష్కరణలు చేయాలి..మనకు ఉన్న సౌకర్యాలు వసతి ఎవ్వరికి లేవు.పూర్వ పరిస్థితి ఇప్పుడు లేదు అన్ని అందుబాటులో ఉన్నాయి వాటిని ఉపయోగం లో చేసుకొని నేటి తరం విద్యార్థులకు ఏది అవసరమో దాన్ని పసి గట్టి వారికి అందించాలిన భాద్యత మన అందరి పైన ఉన్నది.దేశం అన్ని రంగాల్లో చాలా ప్రగతి సాధించిన సందర్బం మనం మరువరాదు అప్పటి త్యాగాలు వారు దేశం కోసం చేసిన అనేక త్యాగాలు మనం నిత్యం గుర్తు చేసుకొని ప్రగతి పొందాలని ఆశిస్తున్నాను...

## ఉచిత వైద్య సేవలు అభినందనీయం: సీఐ వీరబాబు



**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:**

ఉచిత వైద్య సేవలు అభినందనీయం అని శంకర్‌పల్లి మండల మోకిల సీఐ వీరబాబు అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మోకిల పోలీస్ స్టేషన్ లో కొండాపూర్ హెూలిస్టిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ వీరబాబు మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చున్నారు. ఎస్సై కోటేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

## సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:**

చేవెళ్ల నియోజక వర్గం పరిధిలోని షాబాద్ మండల హైదరాబాద్ గ్రామంలో శుక్రవారం సోలార్ ప్రాజెక్టు ప్రారం భోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరై ప్రారం భించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన బీమ్ భరత్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.పిసిసి కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి,రవీందర్ రెడ్డి,అనంత్ రెడ్డి,బలవంత్ రెడ్డి,ప్రశాంత్,నసిరుద్దీన్,మల్లికార్జున్, శ్రీకాంత్ ఉన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బొనకల్**







75వ గణతంత్ర దినోత్సవం సందర్భం గా మండల కేంద్రంలో వివిధ కార్యాల యాల్లో జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఎంపీడీవో బయ్యారపు అశోక్ కుమార్ బోనకల్ ఎస్సై సాయికుమార్ మాట్లాడు తూ ఉద్యోగులు హక్కులతో పాటు విధులు బాధ్యతతో నిర్వహించి ప్రభుత్వా నికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, నయాబ్ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి,ఎంపీఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, గిరిదావర్లు గూగులోత్ లక్ష్మణ్ రమాదేవి, ఏఎస్ఐ బాలస్వామి,సూపర్నెంట్ తన్నీరు నరేంద్ర, ఏపీఎం యద్దనపూడి పద్మలత, ఏపీవో బసవోజు కృష్ణకుమారి, వివిధ శాఖల కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఊరు వాడ త్రివర్ణ శోభితం..!

### మండల వ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణ
### బాబా సాహెబ్ అంబద్కర్ ఆశయాలు యువతకు ఆదర్శం
### చిన్న గూడూరు తహశీల్దార్ మహమ్మద్ అలీ

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**







స్థానిక మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో ఘనంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న గూడూరు తహశీల్దార్ మహమ్మద్ అలీ,స్థానిక ప్రజా ప్రతినిధిలు, వివిధ పార్టీ నాయకులతో కలిసి జెండా ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితం నేటి స్వతంత్ర భారతం అని అన్నారు.ఆ నాడు బ్రిటిష్ పాలకుల పరిపాలనలో అనేక మైన అరాచకాలు అకృత్యాలు ప్రజలపై జరిగేవని భారతీయ ప్రాచీన దేవాలయాలు, మరియూ కట్టడాలను ధ్వంసం కావించ బడ్డాయని ప్రజలపై వారి నియంతృత్వ పాలనా విధానాలా వల్ల అనేక రకాలుగా పన్నుల రూపంలో పీడించి బ్రిటిష్ వారు మనల్ని మన భారతీయ సంపదలను దోచుకు తిన్నారని ఆనాడు మహాత్మా గాంధీ జీ, జవహర్ లాల్ నెహ్రూ,సుభాష్ చంద్ర బోస్,అల్లూరి సీతారామరాజు, లాంటి వారు బ్రిటిష్ వారిని ఎదిరించారని అన్నారు.అదే విధంగా భారత రాజ్యాంగం నేటి రోజు నుంచి అమలు కాబడిందని అందుకే నేటి రోజును గణతంత్ర దినోత్సవం గా జరుపుంటారనీ వివరించారు. అనేక మంది మహనీయులు అనేక నాడు భారత స్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు, సత్యాగ్రహాలు చేసి ఎందరో వీరులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నాడు బ్రిటిష్ వారిని మన దేశం నుంచి పంపించారని వారు మన దేశం నుంచి వెళ్లి పోయిన రోజును మన భారతీయులు స్వాతంత్ర్య దినంగా నేటి వరకు జరుపుకుంటారని గుర్తుచేశారు.మహనీయులు కలలు కన్న స్వాతంత్ర్య భారత కాంక్షలను మన దేశ ప్రజలు యువకులు సాధించాలని,ముఖ్యంగా యువత తోనే దేశ భవిష్యత్ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యతోనే యువత సన్మార్గంలో వెళ్ళటం సాధ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో,ఆర్.ఐ.వెంకన్న, పోలీసు సిబ్బంది మంగ్యా నాయక్,సోమన్న,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పంతిని వివోఏ మంజులకు ఉత్తమ అవార్డు

**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:**



హనుమకొండ జిల్లా ఐనవోలులో గల శ్రీరామ్ గ్రామైక్య సంఘం వివోఏ మంజుల 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉత్తమ వివో అవార్డును ప్రధానం చేశారు. మంజులను మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా సామాజికంగా చైతన్యవంతం చేసి పేద మహిళలకు మెరుగైన సేవలు అందించారు. ఆమె సేవలను గుర్తించిన డిఆర్డిఏ జిల్లా అధికారులు ఉత్తమ వివోఏ అవార్డుకు ఎంపిక చేసి ప్రధానం చేశారు. ఉత్తమ అవార్డు గ్రహీత కోదాటి మంజులని స్థానిక సర్పంచ్ కర్మిండ్ల ప్రేమలత పూర్ణచంద్రరావు, ఎంపీపీ మధుమతి రవీందర్రావు, ఏపీఎం రాజకుమార్, సీసీ మోహన్ బాబులు అభినందించారు.

## ఘనంగా 75 వ గణతంత్ర వేడుకలు!-

### ముఖ్య అతిధి గా పారిశుద్ధ కార్మికురాలు లక్ష్మి హాజరై జెండాను ఆవిష్కరించారు...



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రకాశ్ నగర్ లో చేగురి మహేందర్ ఏర్పాటు చేసిన గణతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిధి గా పారిశుద్ధ కార్మికురాలు లక్ష్మి హాజరై జెండాను ఆవిష్కరించరు.ఈ కార్యక్రమాల్లో వాసవి వెల్నెస్ క్లబ్స్ సభ్యులు,, ప్రకాష్ నగర్ వాసులు నరన్ రాజు, దుర్గా రాజ్, ప్రకాశ్, బచ్చలి రవి, బాను, మహేష్ అరిఫ్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకాసురులు.. భారీగా ఇసుక అక్రమ రవాణా...

### రవాణా చేస్తున్న 5 వాహనాలను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు





**టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి**

సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా కుంకుమ మిల్లు వద్ద శుక్రవారం ఉదయం మూడు లారీ వాహనాలు, మరియు,మినీ టిప్పర్, బొలోరో,చిన్న కోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు రమేష్, నరేష్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బందితో వెళ్లి రైట్ పై ఐదు వాహనాలు పట్టుకొని,టూ టౌన్ పోలీసులకు, చిన్నకోడూరు పోలీసులకు అప్పగించగా వారు విచారణ జరిపి కేసులు నమోదు చేసి పరిశోధన ప్రారం భించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సీఐలు ఇరువురు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. జూదం గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రతిష్టమైన నిఘా ఏర్పా టు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667447, 8712667446, డయల్ 100 మాచారం అందించాలని సూచించారు.

## కూకట్ పల్లి దీనబంధు కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలి...
### గుండ్లకొండ బాలు, ఎల్లం నాయుడు,



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి :**

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కాలనీ సభ్యులు గుండ్లకొండ బాలు, ఎల్లం నాయుడు, ఎండి ఇబ్రహీం, ఎం శ్రీనివాస్, శ్రీహరి, గిరి, చిన్నస్వామి, కాలనీవాసులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దీనబంధు కాలనీ ప్రజలకు, నాయకులకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం జనవరి 26 1950 లో అమలులోకి వచ్చిందని, దేశానికి స్వాతంత్రం వచ్చిననాటికి స్వంత రాజ్యాంగం లేదని డా బీఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దీనిబంధు కాలనీ నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు...

## శంకర్‌పల్లి లో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:**



శంకర్‌పల్లి పట్టణ, మండల కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ పాపారావు, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ శశిధర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ వెంకయ్య గౌడ్, అరుణోదయ క్లబ్ లో అధ్యక్షుడు పాండురంగారెడ్డి, తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు డా. మహేశ్వర్ రావు, ఎల్వర్తి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శాంతి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల, మున్సిపల్ వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
27-01-2024


# శంకర్‌పల్లి రైల్వే ప్రయాణికులకు శుభవార్త




టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి నుండి అరుణాచలం (తిరువన్నమలై) కు స్పెషల్ రైలు నడవనుంది. ఫిబ్రవరి 7 వ తేదీ శంకర్‌పల్లి స్టేషన్ నుండి రైలు ఉదయం 11 గంటలకు బయలుదేరి,8 వ తేదీ ఉదయం 6 గంటలకు తిరువన్నమలై స్టేషన్ రైలు చేరుకుంటుందని తెలిపారు. ఈ రైలు శంకర్‌పల్లి నుండి గుంత కల్లు,రేణిగుంట, కాట్ పాడి స్టేషన్ల మీదుగా తిరువన్నమలై స్టేషన్ చేరుతుందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. తిరుగు ప్రయాణం లో 9వ తేదీ రాత్రి 9:30 గంటలకు రైలు తిరు వన్న మలై నుండి బయలు దేరి శంకర్‌పల్లి కి 10వ తేదీ రాత్రి 7 గంటలకు శంకర్‌పల్లి స్టేషన్ కు రైలు చేరుతుందన్నారు. పట్టణ,ప్రజలు ఈ అవకాశాన్ని వినిగించుకోవాలని రైల్వే, తెలిపారు.

# 75 వ గణతంత్ర దినోత్సవం వేడుకల లో పాల్గొన్న జనసేన పార్టీ అభ్యర్థి మమ్మారెడ్డి ప్రేమ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని జనసేన పార్టీ ఆఫీస్ ఐదవ ఫేస్ , రమ్య గ్రౌండ్ మూడవ ఫేస్ కేపీహెచ్ బి టెంపుల్ బస్ స్టాప్ , మోతీ నగర్ , రాజీవ్ నగర్ (బోరబండ),బాలానగర్ , ఫతేనగర్ , ఓల్డ్ బోయిన్పల్లి పలు డివిజన్లో జనసేన పార్టీ అభ్యర్థి మమ్మారెడ్డి ప్రేమ కుమార్, జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ.. సెల్యూట్ చేసే రోజు కూడా ఇదే అని అమర వీరుల త్యాగాలను గుర్తుతెచ్చుకుంటూ.. మన గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ.. సగర్వంగా మన భరతమాతకు వందనాలు తెలుపుకుందాం అని అన్నారు. నేటి మన స్వాతంత్ర్య సంబరం..ఎందరో సమరయోధుల త్యాగ ఫలం..భరతమాత దాస్యశృంఖలాలకు విమోచనం శుభదినం..అమర వీరుల త్యాగ ఫలాన్ని అనుభవిస్తూ..వారి ఆత్మకు శాంతి అర్పించే నివాళి రోజు..అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గంలోని జనసైనికులు, వీర మహిళలు,విద్యార్థిని, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు ...

# ఘనంగా మోకిల "లా పలోమా విల్లాస్"లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిలా గ్రామ శివారులో గల'లా పలోమా విల్లాస్' లోని ప్రజలు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మోకిల సిఐ వీరబాబు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఐ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. సొసైటీ ప్రెసిడెంట్ రాజాచంద్ర గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈసీ సభ్యులు,సంఘం సభ్యులు గణతంత్ర దినోత్సవం గురించి మాట్లాడారు. దాదాపు 300 మంది నివాసితులు వేడుకలకు హాజరయ్యారు. సిఐ వీరబాబు సొసైటీకి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ చిన్నారులు జాతీయ గీతాన్ని ఆలపించారు. సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించారు.

# "విశిష్ట సేవా " పతాకం అందుకున్న మోకిల హెడ్ కానిస్టేబుల్ పాండు

టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి:



శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ పాండు విధులు నిర్వహిస్తున్నాడు. కానిస్టేబుల్ పాండు సేవలను గుర్తించి ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి చేతులమీదుగా విశిష్ట సేవ పథకాన్ని అందుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ పాండు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రభుత్వం విశిష్ట సేవా పథకాన్ని అందజేయడం ఆనందంగా ఉందన్నారు. మోకిల సీఐ వీర బాబు, ఎస్ఐ కోటేశ్వరరావు... హెడ్ కానిస్టేబుల్ పాండును అభినందించారు.

# సైబరాబాద్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**విధుల్లో ఉత్తమ సేవలు కనబర్చిన 18 మంది పోలీస్ సిబ్బందికి అతి ఉత్కృష్ట సేవా పతకాలను సీపీ మహంతి అందజేశారు...**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

సైబరాబాద్: సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్లోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ జెండాను ఆవిష్కరించారు. ముందుగా 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 1950, జనవరి 26వ రోజున మనకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మన స్వాతంత్ర సమరయోధులు తీసుకువచ్చిన రాజ్యాంగం ద్వారానే మనం ఇప్పుడు ఒక ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. దేశం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. రాజ్యాంగం ద్వారానే మనమంతా ఒక్కటిగా ఒకే దేశంలో ఉంటున్నామన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి కొన్ని చట్టాలు ఉంటాయి, ఆ చట్టల ద్వారానే ప్రజలందరూ ఒక క్రమమైన పద్ధతి ప్రకారం జీవిన విధానం కొనసాగిస్తున్నామన్నారు. పోలీసులు ప్రజల ధనమాన, ప్రాణాలకు రక్షణగా ఉంటారన్నారు. రాజ్యాంగ ప్రకారం ప్రతీ ఒక్క పౌరుడు చట్టాలను అనుసరించి ఆత్మ గౌరవంతో జీవి స్తారన్నారు. పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటామని కంకణ బద్ధుల వ్వాలన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ సేవలు కనబర్చిన 18 మంది పోలీస్ సిబ్బందికి అతి ఉత్కృష్ట సేవా పతకాలను సీపీ మహంతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జాయింట్ ట్రాఫిక్ సీపీ నారాయణ్ నాయక్, ఐపీఎస్., సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ జి. వినీత్, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ శ్రీ నారాయణ రెడ్డి, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఐపీఎస్., మేడ్చల్ డీసీపీ నితికా పంత్, ఐపీఎస్., ట్రాఫిక్ డిసిపి డివి శ్రీనివాసరావు, ఐపీఎస్., డీసీపీ సైబర్ క్రైమ్స్ కె. శిల్పవల్లి, విమన్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, డీసీపీ అశోక్, రాజేంద్రనగర్ ఏడీసీపీ శ్రీమతి రష్మి పెరుమాళ్, ఐపీఎస్., మాదాపూర్ ఏడీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ ఏడీసీపీ ట్రాఫిక్ వేణుగోపాల్ రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీస్డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, పోలీసు సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం

నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయంలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి.శోభారాణి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో బి.బాలునాయక్, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీఈఈ కొండయ్య, నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఇరిగేషన్ డి ఈ ఈ పిచ్చయ్య పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ వెంకటయ్య, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో గణేష్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సబ్ ఇంజనీర్ నసీర్‌బాబా, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ హర్షవర్ధన్, పశు వైద్యశాలలో డాక్టర్ బత్తుల కుమార్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం శోభారాణి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కుంట రమేష్, ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో మండల అధ్యక్షుడు మంచినీళ్ల మహేందర్, ఆయా గ్రామపంచాయితీల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, డీటీ షాహిన్‌భేగం, ఎంపీవో ధార శ్రీనివాస్, ఆర్ఐలు లక్ష్మినర్సింహ్మారావు, సీనియర్ అసిస్టెంట్ ముత్తయ్య, ఏఈవో సాయిరాజ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# దేశభక్తిని చాటుకున్న శుభోదయ కాలనీ చిన్నారులు



టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

దేశం అంటే ఏమిటో త్రివర్ణ పతాకం యొక్క గొప్పదనం తెలియని ఆ చిన్నారులు తమ దేశ భక్తిని చాటుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో నివసిస్తున్న ఈ చిన్నారులు శుక్రవారం భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ గల్లీలో నివసించే చిన్నారులందరు ఏకమై తమ గల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను తమదైన శైలిలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పెద్దల సాయం తీసుకోకుండా తామే అంతగా అన్నట్టు నడుం బిగించారు. చిన్నారులందరూ కలసి తమ గల్లీలో జాతిపిత మహాత్మా గాంధీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలను ఆలపించడం పలువురిని ఆలోచింపజేసింది. గణతంత్ర దినోత్సవం రోజు శుభోదయ కాలనీ చిన్నారులకు ఇలాంటి ఆలోచన స్ఫూరించడం నిజంగా గొప్ప విషయం. ఈ సందర్భంగా వాళ్లు తమ దేశభక్తిని చాటుకోవడం తాము బావి భారత పౌరులం అంటూ చాటి చెప్పుకున్నారు.

# శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ కు ఉత్తమ అవార్డు



టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న వెంకయ్య గౌడ్ కు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఎంపీడీవో గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎండిఓ వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ అవార్డు రావడం తన బాధ్యతను ఇంకా పెంచిందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ ఉన్నారు.

# సింగాపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మునిసిపల్ కేంద్రంలోని సింగాపురం వార్డులో గల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 10 వ వార్డు కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రధానోపాధ్యాయురాలు లలిత జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు కౌన్సిలర్ లావణ్య బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయురాలు గీతాంజలి, ఆశా వర్కర్ సువర్ణ, అంగన్వాడి టీచర్ రుకియా, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

# ఏడుపాయలలో విభిన్నంగా గణతంత్ర వేడుకలు

**మెదక్,:** 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు దేశ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో ఏడుపాయల వనదుర్గా మాత ఆలయంలో వివిధ రకాల పూలతో త్రివర్ణ పతాక జెండాను అలంకరించారు ఆలయ అధికారులు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని శ్రీ ఏడుపాయల వనదుర్గా మాత ఆలయంలోని గర్భగుడిలో అమ్మవారి చుట్టూ త్రివర్ణ పతాకం ఉండేలా వివిధ రకాల పూలతో అలంకరణలు చేశారు. ఈ అలంకరణ భక్తులను మంత్ర ముద్దులను చేస్తుంది.. గణతంత్ర దినోత్సవం రోజు ఆలయంలో ఈ విధంగా అలంకరణలు చేయడంతో దీన్ని చూసిన భక్తులు ఆనందంతో ఉప్పొంగి పోతున్నారు..

# చేవెళ్లలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికిన పామెన భీమ్ భరత్



టైమ్స్ ఆఫ్ వార్త – చేవెళ్ల:

షాబాద్ మండల పరిధి హైతాబాద్ గ్రామంలో సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి డిప్యూటీ బట్టి విక్రమార్క హాజరయ్యారు. చేవెళ్ల మండల కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ ఆధ్వర్యంలో నాయకులు గజమాలతో డిప్యూటీ సీఎంను సత్కరించి ఘన స్వాగతం పలికారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, ఐదు మండలాల కార్యకర్తలు ఉన్నారు.

# ఫ్రాన్స్‌లో భారతీయ విద్యార్థులకు పెద్దపీట

**న్యూఢిల్లీ:** భారత గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. మరింత ఎక్కువ మంది భారత విద్యార్థులు ఫ్రాన్స్‌లో చదువుకునే దిశగా చర్యలు తీసుకుంటామని కీలక ప్రకటన చేశారు. 2030 నాటికి దాదాపు 30 వేల మంది విద్యార్థులను ఆహ్వానించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. భారత విద్యార్థులకు ఫ్రాన్స్ ఏ విధంగా మద్దతు అందించనుందో మెక్రాన్ వివరించారు. ఫ్రెంచ్ మాట్లాడలేని విద్యార్థుల కోసం విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేకంగా 'అంతర్జాతీయ తరగతుల'ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివిధ సంస్థల భాగస్వామ్యంతో ఒక నెట్‌వర్క్‌ను సృష్టిస్తామని వివరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 27-01-2024
10

# మండల వ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణ

### బాబా సాహెబ్ అంబద్కర్ ఆశయాలు యువతకు ఆదర్శం : సర్పంచ్ కొమ్ము మల్లయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



స్థానిక మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ మరియూ ప్రయివేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న గూడూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో చిన్న గూడూరు గ్రామ సర్పంచ్ కొమ్ము మల్లయ్య, స్థానిక ప్రజా ప్రతినిధిలు, వివిధ పార్టీ నాయకులతో కలిసి జెండా ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కొమ్ము మల్లయ్య, మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితం నేటి స్వతంత్ర భారతం అని అన్నారు.ఆ నాడు బ్రిటిష్ పాలకుల పరిపాలనలో అనేక మైన అరాచకాలు అకృత్యాలు ప్రజలపై జరిగేవని భారతీయ ప్రాచీన దేవాలయాలు, కట్టడాలను ద్వంసం కావించబడ్డాయని ప్రజలపై వారి నియంతృత్వ పాలనా విధానాలా వల్ల అనేక రకాలుగా పన్నుల రూపంలో పీడించి బ్రిటిష్ వారు మనల్ని మన భారతీయ సంపదలను దోచుకు తిన్నారని ఆనాడు మహాత్మా గాంధీ జీ, జవహర్ లాల్ నెహ్రూ,సుభాష్ చంద్ర బోస్,అల్లూరి సీతారామరాజు, లాంటి వారు బ్రిటిష్ వారిని ఎదిరించారని అన్నారు.అదే విధంగా భారత రాజ్యాంగం నేటి రోజు నుంచి అమలు కాబడిందని అందుకే నేటి రోజును గణతంత్ర దినోత్సవం గా జరుప్పుంటారనీ వివరించారు. అనేక మంది మహనీయులు అనేక నాడు భారత స్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు, సత్యాగ్రహాలు చేసి ఎందరో వీరులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నాడు బ్రిటిష్ వారిని మన దేశం నుంచి పంపించారని వారు మన దేశం నుంచి వెళ్లి పోయిన రోజును మన భారతీయులు స్వాతంత్ర్య దినంగా నేటి వరకు జరుపుకుంటారని గుర్తుచేశారు.మహనీయులు కలలు కన్న స్వాతంత్ర్య భారత కాంక్షలను మన దేశ ప్రజలు యువకులు సాధించాలని,ముఖ్యంగా యువత తోనే దేశ భవిష్యత్ అభివృద్ధి చెందుతుందని అన్నారు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యతోనే యువత సన్మార్గంలో వెళ్ళటం సాధ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న గూడూరు మండల వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,చిన్న గూడూరు మండల కో అప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్,చిన్న గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మన్నె చెన్నయ్య,గంగారబోయిన యాదగిరి, ఉప సర్పంచ్ దుండి ఉపేందర్,వార్డు సభ్యులు, చిన్న గూడూరు మండల పంచాయతీ అధికారి కిన్నెర యాకయ్య సుధ గాని నాగేష్ ఆదాం చిత్తారి వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయస్థానంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పసుపులేటి చంద్ర శేఖర ప్రసాద్,పోలీసు వారితో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం,సబ్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ప్రభుత్వ న్యాయ వాదులు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు కార్యాలయ సూపరింటెండెంట్, సబాడినేటర్లు, కోర్టు సిబ్బంది. తదితరులు అందరూ ముందుగా మహనీయ మహాత్ములకు పూలతో స్మరించిన అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్ర శేఖర ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మహనీయ మహాత్ములను గుర్తు చేస్తూ భూమి మీద పుట్టిన ప్రతి వాళ్లు కూడా దేశం మనకేమిచ్చిందని ప్రతివారు ప్రధమంగా ప్రశ్నిస్తూనే ఉంటారని రాజ్యాంగంలో ప్రాథమికంగా రకరకాల హక్కులను కల్పించారన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతలను నిర్వహించినప్పుడు మాత్రమే హక్కులను కాపాడుతామనేది నా యొక్క ప్రగాఢ సూచన అని నమ్మకం.దానిలో భాగంగా మనందరికీ కల్పించినటువంటి అదృష్టం ఏంటంటే లీగల్ ఫెర్టిలిటీలో మనం ఉన్నాం.వివిధ మిగతా శాఖలు,ప్రజానీకానికి కానీ,వివిధ సంఘానికి,మిగతా సొసైటీ సేవ చేయటానికి మనకు కల్పించినటువంటి అదృష్టాన్ని లీగల్ గా అడ్వకేట్స్,ఆఫీసర్లు,ఉద్యోగులు,స్టాప్ కానీయండి. ఈ సొసైటీకి న్యాయవ్యవస్థ ద్వారా రాజ్యాంగానికి కల్పించినటువంటి హక్కులు వీటన్నింటినీ కూడా నిర్వర్తించడానికి ప్రజలకు అందేటట్లుగా చేసేందుకు మనకు అదృష్టం కలిగినందుకు నిజంగా మనం చాలా గర్వపడాలన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి వాళ్లు కూడా నా విధులు ఏమిటి నేను,నా బాధ్యత ఏమిటి,నేనేం చేయాలి.అని ప్రతి వాళ్లు గుర్తుపెట్టుకొని మనగ్గలిగితే అప్పుడు నాకు కావాల్సిన హక్కులు ఏమిటి అని మనం సాధించవచ్చాన్నరు.అందుకోసమని ప్రతి వాళ్లు సహృదయంతో, ఆలోచించి, స్వార్థం ఎవరికైనా ఉంటుంది. కాదని నేను అనను.అన్ని ఏది ఉన్నప్పటికీని మన స్వార్థం మనం చూసిన కూడా సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. అందరికీ మరొకసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి బార్ అసోసియేషన్ వారు నిర్వహించిన క్రీడా పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులను ప్రధాన న్యాయమూర్తి, మిగత న్యాయ మూర్తులతో పాటు,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా అందజేశారు.

# భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం

### తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేరువగా ప్రభుత్వ పాలన అందించడమే ప్రథమ లక్ష్యం

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే







టైమ్స్ ఆఫ్ వార్త యాదాద్రి

ప్రజలకు చేరువగా ప్రభుత్వ పాలన అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే తెలిపారు. 75వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనం స్వీకారంచారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ, విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు అభివందనములు తెలిపారు. దేశమంతటా ఆనందోత్సాహాలతో గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకునే పర్వదినమిది. మన జాతీయ పతాకం రెపరెపలాడుతుంటే మనందరి హృదయాలు ఆనందంతో పరవశిస్తాయి. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్‌ను నిలుపుకునేందుకు, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో వ్రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 రోజున అమలులోకి వచ్చిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, బ్యాంకర్లకు, శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను బహుకరించడం జరిగింది. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఎ.సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, స్వాతంత్ర్య సమర యోధులు, సీనియర్ సిటీజన్స్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు ప్రగతి ఫలాలు

(మొదటి పేజీ తరువాయి)..

ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది.

### వ్యవస్థలను పునర్నిర్మించుకుంటున్నాం

గత పదేళ్లలో విధ్వంసమైన రాజ్యాంగ విలువలు, రాజ్యాంగబద్ధ సంస్థలు, వ్యవస్థలను ఇప్పుడిప్పుడే పునర్నిర్మించుకుంటున్నాం. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల్లో రాజ్యాంగబద్ధమైన విలువలు, విధానాలు, పద్ధతులను పునరుద్ధరణ చేసుకుంటున్నాం. సమాజంలోని అన్నివర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది.

### ప్రజాపాలనలో 1.25 కోట్ల దరఖాస్తులు

ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యత. డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజల నుంచి పథకాల అమలు కోసం 1,25,84,383 దరఖాస్తులను స్వీకరించగా.. అందులో ఐదు గ్యారెంటీల కోసం దరఖాస్తులు 1,05,91,636, ఇతర దరఖాస్తులు 19,92,747 వచ్చాయి. వీటిని శాఖలవారీగా క్రోడీకరించి, కంప్యూటరీకరించి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాం.

### యువతలో అపోహలు వద్దు

గత పదేళ్లు యువతకు ఉపాధి, ఉద్యోగాల విషయంలో పూర్తి నిర్లక్ష్యం జరిగింది. ఇప్పుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం ఈ విషయంలో గట్టి దృష్టి పెట్టింది. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ప్రక్రియ పూర్తికాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ ప్రక్రియ మొదలవుతుంది. యువత ఎలాంటి అనుమానాలు, అపోహలకు లోను కావాల్సిన అవసరం లేదు. గతంలో ఎన్నడూ లేనివిధంగా దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలో రూ.40,232 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకోవడం రాష్ట్ర పురోగమనానికి సంకేతం. ముఖ్యమంత్రి, వారి బృందాన్ని అభినందిస్తున్నాను.

## నారీశక్తి, సైనిక పాటవానికి సలామ్..

(మొదటి పేజీ తరువాయి)..

### పొగమంచును లెక్కచేయని వెల్లివిరిసిన స్ఫూర్తి

దేశ రాజధానిలో పూర్తిగా శీతాకాలం దట్టమైన పొగమంచు అలుముకున్నా, కాంతి పల్చటి పొరగా నిలిచి ఉన్నా గణతంత్ర వేడుకలకు తరలివచ్చిన వేలాది మంది స్ఫూర్తి, ఉత్సా హం ప్రతిబంధకాలను ఛేదించింది. పరేడ్‌ను వీక్షించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పలువురు ఇతర కేంద్ర మంత్రులు , దేశ సైనిక బలగాల అగ్రశ్రేణి అధిపతులు , విదేశీ దౌత్యవేత్తలు , వివిధ విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు ఇతరులు మరోవైపు హోరెత్తే కెరటాల వంటి జనసమూహం నేపథ్యంలో పరేడ్ జరిగింది. ప్రధాని మోడీ బహుళరంగుల బంధని ప్రింట్ సఫాను ధరించి వచ్చిన దశలో జనం ఆయనకు చప్పట్లు, భారత్ మాతాకీ జై నినాదాలతో స్వాగతం పలికారు. గణతంత్ర దినోవ్సవం నేపథ్యంలో భారతదేశపు రాజధానిలో సాగే కవాతు ఈ దశలో అంతర్లీనంగా జరిగే సైనిక పాటవాల ప్రదర్శన, సాంస్కృతిక ప్రతీకల సందడి జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా విశేష ఆసక్తిని రేపాయి.

### త్రివిధ బలగాలనుంచి మహిళా సైనిక దళం

ఎవరికి తాము తీసిపోం, ఎంతటి క్లిష్ట దుర్భర భౌగోళిక పరిస్థితుల్లో అయినా రక్షణ దేశ భద్రత రంగంలో ముందుకు పోతాం అని దేశ మహిళ చాటింది. ఈ క్రమంలో కేవలం మహిళా సైనిక దళంతో కూడిన త్రివిధ బలగాల ప్రాతినిధ్యపు దళం అందరిని ఆకట్టుకుంది. తిరుగుబాటుదార్లు, చొరబాటుదార్ల బెడద ప్రాంతాలలో, సియాచిన్ గ్లేసియర్, ఎడారులలో ప్రతికూలతను అధిగమిస్తూ విధినిర్వహణలో సాగే సైనిక మహిళా బృందం తన ఘనతను ఈ పరేడ్‌లో చాటుకుంది. ఇక సాయుధ బలగాలకు చెందిన మెడికల్ సర్వీసెస్ నుంచి కూడా తొలిసారి కేవలం మహిళలతో కూడిన బృందం ప్రాతినిధ్యం వహించింది.

**సాహసవిన్యాసాల పిడుగులు :** రిపబ్లిక్ డే సంబరాల నడుమ మహిళా జవాన్లు మోటారు బైక్‌లపై సాగించిన అత్యద్భుత ఆద్యంతపు సాహసాల విన్యాసాలు అయ్యారే అన్పించాయి. 265 మంది మహిళలు ఈ బైక్ విన్యాసాలలో పాల్గొన్నారు. అందరిని ఊపిరి బిగపట్టుకునేలా చేశారు. ఈ విన్యాసాల దశలో ప్రేక్షకుల నుంచి చప్పట్లు ఆకాశానికి అంటాయి. ఈ మహిళా వీరవిన్యాసాలలో బైక్‌లపై వారు సాగించిన స్టంట్లు వారి మొక్కవోని ధైర్యానికి సంకేతం అయ్యాయి. ఇంటింటి వంటింటి మహిళ కాదు, దేశ రక్షణలో ఎంత ముందుకు, ఎంతటి సాహసానికి అయినా వెనుకంజ వేయని మహిళ అనే శక్తిని ఈ విన్యాసాలు చాటాయి. ఈ దశలోనే వీరు భారతీయ విలువలు, సంస్కృతి యోగా వంటి సందేశాలు వెలువరించారు. దేశమంటే కలిసికట్టు తనం అంతకు మించిన సంఘటితం అనే నినాదం వెలువరించారు. భారతీయ నౌకాదళం కూడా ఈసారి నారీశక్తినే శకటం రూపంలో ముందుకు తీసుకువచ్చింది. తొలిసారిగా ఈసారి బిఎస్‌ఎఫ్ మహిళా బ్యాండ్ మోగింది. ఎస్‌ఐ శ్వేతా సింగ్ సారథ్యంలో ఈ సంగీత హోరు సాగింది. సిఆర్‌పిఎఫ్, ఢిల్లీ పోలీసు వంటివి కూడా మహిళా శక్తిని చాటాయి. ఇక వందేభారతంనారీ శక్తి బ్యానర్‌తో 1500 మంది డాన్సర్ల బృందం తమ ప్రతిభను చాటింది. వీరు 30 రకాల విశిష్ట జానపద నృత్య శైలులతో ఆకట్టుకున్నారు. కూచిపూడి, కథక్, భరతనాట్యం, సాత్రియా, మోహినియట్టం, ఒడిస్సి, మణిపురి వంటి శాస్త్రీయ నృత్యాలతో పాటు పలు బాలీవుడ్ పాటల డాన్స్‌లు కూడా హొయలుహొయలుగా సాగాయి. కవాతును నిరంతర స్థాయి వేడుకల ఘట్టంగా మార్చాయి.

## రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

(మొదటి పేజీ తరువాయి)..

వస్తున్నాయి. బీజేపీ నుంచి మాత్రం కొందరు కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నాంపల్లి పబ్లిక్ గా÷-డ్గ÷న్స్‌లో తమిళిసై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే తెలంగాణ సాధించుకున్నామని గవర్నర్ గుర్తుచేశారు. ఇటు ఎట్ హోం కార్యక్రమం జరుగుతుండగానే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గవర్నర్ వ్యవస్థ రద్దు చేయాలి. గవర్నర్ బీజేపీ ప్రతినిధిలాగా మాట్లాడుతున్నారు. గణతంత్ర దినోత్సవ వేదికపై రాజకీయాలు మాట్లాడటం బాధాకరం. గవర్నర్ వ్యాఖ్యలు ఖండిస్తున్నాం' అని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు.

# దేశ భవిష్యత్తుకు పునాదిరాళ్లు విద్యార్థి లోకం

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు విద్యాసంస్థలను ప్రోత్సాహించిందని, అందుకుగాను అనేక ప్రభుత్వ పాఠశాలలో సమీప పాఠశాలలో విలీనం కావడం లేదా రద్దు చేయటం జరిగిందని, కానీ తమ ప్రభుత్వం నిర్వీర్యమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయడమే గాక పాఠశాలలో కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం భువనగిరి పట్టణ శివారులోని హుస్సేనాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్య అభ్యసిస్తున్న విద్యార్థినులతో కలిసిపోయి ముచ్చటించారు. అధ్యాపకులు అందిస్తున్న విద్య ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తల్లిదండ్రులకు దూరమైన పేద కుటుంబాలకు చెందిన విద్యార్థినులతో వారు పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం సమయం కావడంతో ఎమ్మెల్యే వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు వారు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో సంప్రదించి విద్యార్థినులకు కావలసిన ఉన్నత మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థినిలు కష్టపడి ఉన్నత చదువులను అభ్యసించి తల్లిదండ్రులకు, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని విద్యార్థినులతో ఎమ్మెల్యే కోరారు. కస్తూర్బా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066